ప్రజాశక్తి

మంగళవారం 7 అక్టోబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

అవార్డుల ప్రదనోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

'స్వచ్ఛత' జీవన విధానంగా మారాలి

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు -స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అవార్డులు అందజేత

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్వచ్ఛతను జీవన విధానంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల జిల్లా స్థాయి ప్రదానోత్సవం రిమ్స్ ఆడిటోరియంలో సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా కలెక్టర్‌తో పాటు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మాల కార్పొరేషన్ చైర్మన్ పి.విజయ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 17 కేటగిరీలలో రాష్ట్రస్థాయిలో 3, జిల్లా స్థాయిలో 49 అవార్డులు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో అమరావతిలో జరుగుతున్న కార్యక్రమానికి అనుబంధంగా జిల్లా కేంద్రంలోనూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. స్వచ్ఛత ఆవశ్యకతను తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాలను చేపట్టినట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర ఆవిష్కరణతోనే స్వర్ణాంధ్ర ఆవిష్కృతం అవుతుందన్నారు. పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ మన ఇంటితోపాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఒడా చైర్మన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ గాంధీజీ స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ స్వచ్ఛత, పరిసరాల అపరిశుభ్రత అయినా మన చేతుల్లోనే ఉంటుందన్నారు. మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ శుభ్రతతో ఆరోగ్యం, కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగు పడుతుందన్నారు. ▶ 3లో

రూ.105 కోట్ల కాలువకు..

రూ.370 కోట్లతో మరమ్మతులు

- సొరంగాలకు ముందే ఫీడర్ కాలువ తవ్విన వైనం
- ఇపుడు కోతలతో ఛిద్రం
- మళ్లీ మరమ్మతుల కోసం భారీగా నిధులు వెచ్చించాల్సిన అగత్యం
- వచ్చే సీజన్‌కు నీళ్లిచ్చే హామీపైనా రైతుల్లో నెలకొన్న సందిగ్ధం

చెట్లు పెరిగి అధ్వానంగా ఉన్న ఫీడర్ కాలువ



కాలువ గట్టుకు గండి పడిన దృశ్యం

ఎప్పుడు ఏ పనులు ఎవరికోసం చేపడతారో పాలకులకే తెలుస్తుంది. దాని ప్రయోజనం కన్నా తెరచాటున ఒకరిద్దరి రాజకీయ ఆర్థిక ప్రయోజనాలే కీలకంగా ఉంటాయి. వెలుగొండ ఫీడర్ కాలువ విషయంలో ఇదే కనిపిస్తోంది. సొరంగాల పనులు పూర్తికాకుండానే రూ.106 కోట్లతో ఫీడర్ కాలువను నిర్వహణను గాలికొదిలేశారు. ఇప్పుడు మరమ్మతుల కోసం రూ.370 కోట్లతో టెండర్లు పిలిచారు. పాలకులు, అధికారులు కాంట్రాక్టర్ల మేలుకే పనులు చేపడుతున్నట్లు తెలుస్తోంది.

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

దశాబ్దన్నర క్రితం హడావిడిగా సొరంగాల నుంచి రిజర్వాయర్ వరకూ వెలుగొండ ఫీడర్ కాలువను సుమారు 21.80 కిలోమీటర్లు రూ.106 కోట్లతో చేపట్టారు. కొండల నడుమ నీటి ప్రవాహానికి నిలబడుతుందా? లేదా? అనేదీ పరిశీలించకుండానే కాలువను తవ్వేశారు. 2012 నాటికే ఈ కాలువను పూర్తి చేశారు. అంటే అప్పటికి వెలుగొండ సొరంగాలు సగం కూడా కాలేదు. ఇపుడు పూర్తయ్యాయి. ఇంకా లైనింగు పనులు కొనసాగుతున్నాయి. అయితే సొరంగాల నుంచి రిజర్వాయర్‌కు నీటిని తరలించే ఈ ఫీడర్ కాలువ పూర్తిగా నామ రూపాల్లేకుండా పోయింది. ఈ పదిహేనేళ్లలో కాలువ అవసరం లేదు. దీంతో చెట్లు పెరిగిపోయాయి. వర్షాలకు కట్టలు దెబ్బతిన్నాయి. చాలా చోట్ల గండ్లు పడ్డాయి. కాలువ రూపం పోయింది. ఒకవేళ సొరంగాల నుంచి నీటిని తరలించాలంటే సాధ్యం కాదు. నీరంతా మధ్యలోనే పోతుంది. కాలువకు అనేకచోట్ల గండ్లు పడ్డాయి. నిర్వహణ కూడా లేదు. సొరంగాల పనులపైనే ఉన్న అధికారులు కాలువల విషయం వదిలేశారు. వాటి అవసరం కూడా ఇప్పటి వరకూ లేనందున పట్టించుకోలేదు. వచ్చే సీజన్‌కు నీరిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. జరగాల్సిన పనులపై దృష్టి సారించారు. రిజర్వాయర్ గర్భంలో ఉన్న నిర్వాసితులను అక్కడ నుంచి తరలించాల్సి ఉన్నా ఆ ప్రక్రియ కూడా జరగలేదు. వారికి ప్యాకేజీలు ఇవ్వలేదు. ఇక ఫీడర్ కాలువ పూర్తిగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఒకవైపు కొండ ఉండగా రెండో వైపు తవ్విన మట్టితో పాటు నాశిరకం మెటల్ వాడారు. దీంతో వర్షాలకే దెబ్బతినిపోయాయి. రేపోమాపో సొరంగాలు పూర్తిచేసినా ఈ కాలువను మరమ్మతులు చేపట్టకుంటే రిజర్వాయర్‌కు నీటిని నింపడం సాధ్యం కాదని గుర్తించారు. దీని మరమ్మతులకు అంచనాలు వేశారు. కాలువలో ▶ 2లో

బాపట్ల జిల్లా.. అభివృద్ధి డొల్ల

103 కిలోమీటర్ల సముద్రతీరం, విలువైన గ్రానైట్ క్వారీలు, ఆటోనగర్ ఏర్పాటుకు కావలసిన మౌలిక వనరులు, వేల ఎకరాల్లో ఆక్వా రంగం , రొయ్యల ఆధారిత పరిశ్రమలు, జీడిపప్పు పరిశ్రమలు ఇలా పారిశ్రామిక రంగ అభివృద్ధికి అవసరమైన వనరులు బాపట్ల జిల్లాలో పుష్కలంగా ఉన్నా, ప్రభుత్వం నుంచి తగిన నిధులు రాక, ప్రణాళికాబద్ధమైన కృషి జరగక, జిల్లా సమగ్రాభివృద్ధికి నోచుకోలేదు.

ప్రభుత్వం నుంచి విడుదల కాని నిధులు - జిల్లా సమగ్రాభివృద్ధికి జరగని కృషి

పాత ప్రాజెక్టుల ఉనికి లేదు.. కొత్త ప్రాజెక్టుల ఊసు లేదు

ఫిష్ హార్బర్ నమూనా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్టంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం పూర్తయింది. జిల్లా ఏర్పడి మూడున్నరేళ్ళు పూర్తయింది. జిల్లా సమగ్రాభివృద్ధి గురించి ప్రజాప్రతినిధులు, అధికారులు గొప్పగా చెప్పడమే తప్ప వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. పాత ప్రాజెక్టుల ఉనికి లేదు. కొత్త ప్రాజెక్టుల ఊసే లేదు. బాపట్ల జిల్లాలో అభివృద్ధి జాడ కనిపించని పరిస్థితి.

అటకెక్కిన ఆక్వా పార్కు పనులు..

నిజాంపట్నం మండలం దిండి వద్ద 200 ఎకరాల్లో ఆక్వా పార్కును ఏర్పాటుకు 2023 మేలో అప్పటి సిఎం జగన్ శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజనల ద్వారా ఆక్వా పార్కు కోసం ముందు రూ.250 కోట్లు కేటాయించారు. కానీ నిధుల కొరతతో ప్రాజెక్టు వ్యయాన్ని రూ.88 కోట్లకు కుదించారు. ఈ ప్రాజెక్టు ద్వారా పీతలు, పండుగప్పలు, రొయ్యల హేచరీలు, సముద్ర ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ కేంద్రం, నీటిశుద్ధి కేంద్రం నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ ఆక్వా పార్కు పూర్తయితే జిల్లాలోని తీర ప్రాంతం ఆర్థికాభివృద్ధి చెందుతుంది. కాని ప్రభుత్వం మారినా పనుల్లో కదలిక ఏ మాత్రం లేదు. అసలు ఈ ప్రాజెక్టు చేపడతారో లేదో కూడా తెలియని పరిస్థితి ఉంది.

ప్రశ్నార్థకంగా ఫిషింగ్ హార్బర్ నిర్మాణం

చీరాల వాడరేవు సముద్ర తీరంలో రూ.451 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరు అయ్యాయి. ఈ హార్బర్ నిర్మాణానికి కూడా 2023 మే 16న అప్పటి సిఎం జగన్ పర్చువల్‌గా శంఖుస్థాపన చేశారు. కానీ ఎలాంటి పనులు జరగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక నిర్మాణ వ్యయాన్ని కుదించారు. హార్బర్ నిర్మాణంలో భాగంగా సముద్రంలో కొండరాళ్ళతో నిర్మించే రక్షణ గోడలకే రూ.200 కోట్లు ఖర్చు అవుతాయని పేర్కొంటూ ఫిషింగ్ హార్బర్ డిజైన్‌ను మారుస్తున్నట్లు చెప్పారు. ఈ లోపు ప్రకాశం జిల్లా కొత్తపట్నం వద్ద ఫిషింగ్ హార్బర్ మంజూరు అయింది. దానికి నిధులు కూడా మంజూరు అయ్యాయి. బాపట్ల జిల్లాలో నిజాంపట్నం వద్ద ఫిషింగ్ హార్బర్ నిర్మాణంలో ఉంది. పక్కనే కొత్తపట్నం వద్ద మరో ఫిషింగ్ హార్బర్ వస్తున్న నేపథ్యంలో చీరాల వాడరేవులో హార్బర్ నిర్మాణం ప్రశ్నార్థకంగా మారింది.

వైద్యకళాశాల పూర్తయ్యేనా..?

జిల్లా కేంద్రంలో రూ.550 కోట్లతో వైద్య కళాశాల, 300 పడకలతో బోధనాసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు రెండేళ్ళ క్రితమే పునాదుల్లోనే ఆగిపోయాయి. రాష్టంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసంపూర్తిగా ఉన్న వైద్య కళాశాలల భవన నిర్మాణాలు, అభివృద్ధి పనులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో పూర్తి చేయాలని రాష్ట మంత్రి వర్గం నిర్ణయించింది. బాపట్ల వైద్య ▶ 2లో

ఆక్వా పార్కు ఊహాచిత్రం

చెకుముకి వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ గోపి మూర్తి, డిఇఒ కిరణ్ కుమార్

విద్యార్థుల శాస్త్రీయ చైతన్యానికి

చెకుముకి వేదికగా నిలవాలి

ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ గోపి మూర్తి

సైన్స్ సంబరాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

చెకుముకి సైన్స్ సంబరాలు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, పరిశోధనాస్ఫూర్తి పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ బి.గోపి మూర్తి అన్నారు. సోమవారం నాడు రాష్ట్ర జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో, ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో18న నిర్వహించనున్న ఈ కార్యక్రమ పోస్టర్‌లను డిఇఒ కిరణ్ కుమార్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోపి మూర్తి మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలు విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని రగిలించే వేదికని, ప్రతి పాఠశాల విద్యార్థి ఇందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. డిఇఒ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక గత ముప్పై ఐదు సంవత్సరాలుగా శాస్త్రీయ దృక్పథ సమాజ నిర్మాణం కోసం చెకుముకి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉండటం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, సృజనాత్మకత పెంపొందించడమే ఈ సైన్స్ సంబరాల లక్ష్యం అని అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు యు.వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ సైన్స్ సంబరాలు నాలుగు స్థాయిల్లో జరుగుతాయని, అక్టోబర్ 18న పాఠశాల స్థాయి, నవంబర్ 1న మండల స్థాయి, నవంబర్ 23న జిల్లా స్థాయి, డిసెంబర్ 12, 13, 14 రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జె.వివి నాయకులు బి. తిరుపతయ్య, యు.భాస్కర్, ఎన్.టి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా.. అభివృద్ధి డొల్ల

(మొదటి పేజీ తరువాయి)

కళాశాల పనులు రెండవ దశలో చేపట్టనున్నట్లు ప్రకటించారు. కళాశాల నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రైవేటు రంగం నుంచి కూడా ఎవ రు ముందుకు రాని కారణంగా రెండవ జాబితా లోకి ఈ కళాశాల వెళ్ళినట్లు తెలుస్తుంది. పీపీపీ పద్ధతిలో కాకుండా ప్రభుత్వ నిధులతో బాపట్ల వైద్య కళాశాల పనులు చేపట్టాలని ప్రతిపక్ష, ప్రజాసంఘాల నేతలు, ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆందోళనలు జరుగుతున్నాయి. ప్రభుత్వం వద్ద నిధులు లేక సొంతంగా వైద్య కళాశాల నిర్మాణ పనులు చేపట్టే పరిస్థితి లేదు.

చేనేత పార్కు నిర్మాణం కోసం స్థలం ఉన్నా నేటికి ఈ ప్రాజెక్టు ప్రతిపాదనల దశలోనే ఉంది. వీటితో పాటు చీరాల పట్టణ ప్రజల చిరకాల కోరిక రైల్వే ఓవర్ బ్రిడ్జి. పట్టణంలో రైల్వే లైన్‌కు పడమర ఉంటున్న ప్రజలు దశాబ్దాలుగా ఇక్కట్లు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫైర్ స్టేషన్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.55 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. టెండర్లు పిలిచి పనులు చేపట్టాల్సిన దశలో దీన్ని రద్దు చేసి సదరు నిధులు గుంటూరు నగరంలో నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జికి బదలాయించారు. ఇలా జిల్లాలో గతంలో చేపట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక, కొత్తగా ఏ ప్రాజెక్టులు రాక జిల్లా సమగ్రాభివృద్ధి అనేది ప్రశ్నార్థకమైంది.

రూ.105 కోట్ల కాలువకు.. రూ.370 కోట్లతో మరమ్మతులు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ భాగం సిమెంటు లైనింగు చేయాల్సి ఉంది. ఎక్కడెక్కడ ఈ పనులు చేపట్టాలో ఇంజనీరింగు అధికారులు గుర్తించారు. నివేదికలు తయారు చేశారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రూ.456 కోట్లు మంజూరు చేసింది. మర్మతులు, లైనింగు పనుల కోసం రూ.370 కోట్లతో టెండర్లు పిలిచారు. ఈనెలాఖరు లోపు ఈ ప్రక్రియ పూర్తిచేసి పనులు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం అధికారులు కసరత్తు చేపట్టారు. అంటే రూ.105 కోట్లతో తవ్విన కాలువ మరమ్మతులు రూ.375 కోట్లతో చేపట్టాల్సి వచ్చింది. ఈ నిధుల వృధా కాదా? అప్పట్లోనే కాలువను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి పటిష్టంగా చేపడితే ఇపుడు మరమ్మతుల కోసం దాని వ్యయంలో మూడు రెట్లు నిధులు ఎందుకు కేటాయించాల్సి వస్తుందనేదీ ఆలోచించాలి. దీనికి బాధ్యులు ఎవరు? వారిపై చర్యలు ఏమిటన్నదీ చూడాలి. ఏదేమైనా ఇపుడు మళ్లీ భారీగా మర్మతుల కోసం నిధులు కేటాయించాల్సి వచ్చింది. చేసిన పనులపై నాణ్యత లేకపోవడంతోనే తిరిగి మరమ్మతులు చేపట్టాల్సి వచ్చింది. ఇపుడూ కాంట్రాక్టర్లకే పాలకులు, అధికారులు మేలు చేశారు.

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కమ్ ఎనిమిదో అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

FCOP NO : 62/2025

Between

వాక శ్రీకాంత్ నాగ రాజేంద్రరెడ్డి .... పిటిషనర్

వర్సెస్

కల్కి మేఘన ....రెస్పాండెంట్

To

కల్కి మేఘన, తండ్రి రామచంద్రరెడ్డి 83,
మెయిన్ బజార్, బింగినపల్లి, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల పిటిషన్, పిటిషనర్ కాపురానికి రమ్మనే నిమిత్తం మీపై దాఖలు చేయగా సదరు పిటిషను మీకు నోటీసు నిమిత్తము తేది 13-10-2025కి వాయిదా వేసి యున్నారు సదరు విషయంపై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల ఆ రోజున ఉదయం గం 10.30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీఆక్షేపణలు తెలుపుకోనవలయను లేని యెడల మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
తెలగతోటి జ్యోతి
న్యాయవాది, ఒంగోలు

డాక్యుమెంట్ పోయినది

ప్రకాశం జిల్లా ఒంగోలు టౌన్ రంగు తోటలో నివాసం ఉంటున్న నీలి శెట్టి నరసింహారావు తండ్రి హనుమంతరావు నేను తేది:28.09.2025న ఒంగోలులో రిమ్స్‌హాస్పటల్‌కు వెళ్లాను పని చూసుకుని బయటికి వచ్చేసరికి నాబండిలో ఉన్నవిలువైన స్థలంకు సంబంధించిన డాక్యుమెంట్ ఉన్నబ్యాగు కనిపించలేదు చుట్టుపక్కల వెతికినను విచారించినను దొరకలేదు ఈ డాక్యుమెంటు ఒంగోలు మండలం ముక్తినూతలపాడు సర్వే నెంబరు 224/1A 2Bలో డాక్యుమెంట్ నెంబర్ 12476/2011 ఒంగోలు సబ్‌రిజిస్టర్ ఆఫీస్‌లో రిజిస్టర్‌గా నమోదయింది కావున దొరికినవారు ఈక్రింది చిరునామా గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
నీలిశెట్టి నరసింహారావు
తండ్రి హనుమంతరావు,
రంగుతోట, ఒంగోలు
సెల్ నెంబర్ : **9246463486**

NOTICE
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: PARCHUR
I.A No.238/2024
in
O.S. No. 2/2024

Between:
Shaikh Khaja (died) and others ..... Petitioners.
and
Shaikh Abdul Nabi and others .... Respondents

To
R3). Shaikh Intiaz, W/o Late Shaik Nayeem @ Nazimuddin,
R5) Shaikh Zeeshan Ali, S/o Late Shaik Nayeem @ Nazimuddin,
R6) Shaikh Lubna Shaheen, D/o Late Shaik Nayeem @ Nazimuddin,
R7) Shaik Mubeena, D/o Late Shaik Nayeem @ Nazimuddin,All are C/o Narasimham, Rtd. Deputy Executive Engineer, 8-522, Pandaripuram, Ongole, Prakasam District.

The petitioners have filed petition in the above matter. If you have got any objection you may appear before this court at 10-30 A.M. on 10-10-2025 either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
Date of Hearing: 10-10-2025

RAVI SATYANARAYANA,
RAVI SRINIVASA RAO
CH.SREERAMANI,
Advocates, Parchur

సి.పి.సి ఆర్డర్ 21 రూల్ 64 మరియు 66 ప్రకారం నోటీసు

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E. P NO: 26 of 2025
in O. S NO : 110 of 2023

బిట్వీన్ :
ఆమటి ఉమామహేశ్వరరావు, ...D.H.R
V/s
పెనుగొండ ప్రసూన, వగైరా .... J.D.Rs

To,
1. పెనుగొండ ప్రసూన
W/o లేటు వీర వెంకట బాల గణపతి
2. కొత్తూరి సాయి కీర్తన,
W/o Not Known,
D/o లేటు వీర వెంకట బాల గణపతి,
3. పెనుగొండ అంజిని సాయి ప్రత్యూష
D/o లేటు వీర వెంకట బాల గణపతి,
R/o FLOT NO. 303, పవన్ సాయి టవర్స్,
గంజిపాలెం,చీరాల, చీరాల మండలం.

పై నంబర్ E.Pలో J.D.Rs.అయిన మీకు సేల్ మరియు సెటిల్మెంట్ నోటీసులు జారీ నిమిత్తం ది. 12-11-2025వ తేదికి వాయిదా వేసినారు. సదరు విషయమై మీకు ఏవిధమైన ఆక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషముల కు మీరు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గానిహాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల మీపరోక్షమున విచారించి తీర్మానింప బడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పుల్లెల హరిబాబు, బి.ఎ., ఎల్ ఎల్,బి.,
అడ్వకేట్
కొత్తపేట, చీరాల-523157

దావా సమను

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S NO. 32 OF 2016

Between :
అలుగోలు లక్ష్మీరాజ్యం, వగైరా, ...వాదులు
V/s
అలుగోలు బెన్నయాచారి (died), వగైరా,
.... ప్రతివాదులు.

To,
D7) అలుగోలు శ్రీఅజయ్
S/o లేటు బెన్నయాచారి,
ఆర్ ఆర్ రోడ్డు,చీరాల,
చీరాల మండలం.

పై నెంబర్ దావాను వాదులు Plaint మీపై పరిహారం నిమిత్తమం దాఖలు చేసినారు. సదరు దావాలో మీకు దావా సమన్లు జారీ నిమిత్తం ది.14-10-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు విషయం మీకు ఏవిధమైన ఆక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజు ఉదయం 10-30నిమిషములకు మీరు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గానిహాజరై మీఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల మీపరోక్షమున విచారించి తీర్మానింప బడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పుల్లెల హరిబాబు, బి.ఎ., ఎల్ ఎల్,బి.,
అడ్వకేట్
కొత్తపేట, చీరాల-523157

SUMMONS
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: PARCHUR
O.S. 2/2024

Between:
Shaikh Khaja ....Plaintiff.
and
Shaikh Abdul Nabi and others......... Defendants

To
D3). Shaikh Intiaz, W/o Late Shaik Nayeem @ Nazimuddin,
D5) Shaikh Zeeshan Ali, S/o Late Shaik Nayeem @ Nazimuddin,
D6) Shaikh Lubna Shaheen, D/o Late Shaik Nayeem @ Nazimuddin,
D7) Shaik Mubeena, D/o Late Shaik Nayeem @ Nazimuddin,All are C/o Narasimham, Rtd. Deputy Executive Engineer, 8-522, Pandaripuram, Ongole, Prakasam District.

The plaintiff has filed the above suit against you and others for partition. The suit is posted for your appearance on 10-10-2025. You have to attend before the court at 10-30 a.m. on that day, in person or through your counsel, failing which the above said suit will be decided setting you ex-parte.

(BY ORDER OF THE COURT)
Date of Hearing: 10-10-2025

RAVI SATYANARAYANA,
RAVI SRINIVASA RAO
CH.SREERAMANI,
Advocates, Parchur

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No : 79/2019
In
O.S No : 311/2011

కాట్రగడ్డ భారతి ....వాది/DHR
వర్సెస్
ధాకా రమణా రెడ్డి (died) & ఇతరులు
... ప్రతివాదులు/JDRs

To
JDR-3) ధాకా విష్ణు వర్ధన్ రెడ్డి
S/o ధాకా రమణా రెడ్డి
JDR-4) ధాకా హర్షవర్ధన్ రెడ్డి
S/o ధాకా రమణా రెడ్డి
నివాసం- కరవది గ్రామం
ఒంగోలు మండలం
ప్రకాశం జిల్లా

DHR డిక్రి అమలు నిమిత్తం మీపై పై నెంబరు గల అమలు ధరఖాస్తు ధాఖలు చేసి అమలు ధరఖాస్తు ధాఖలా షెడ్యూల్ ఆస్తి వేలం నిమిత్తం మీ నోటీసు కొరకు తే. 10-10-2025 ది :ఉదయం 10:30 ని. లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపకొనవలసినది లేని ఎడల మీ పరోక్షంగా తీర్మానించబడును

// కోర్టువారి అనుమతితో //

ఇట్లు
ధేనువకొండ శ్రీనివాసమూర్తి
DHR తరుపు న్యాయవాది
ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No : 1045/2023
in
O.S.No : 404/2023

పాపిరెడ్డి వెంకట రెడ్డి .. పిటిషనర్/ వాది
యెదరి
పాపిరెడ్డి చిన్నపు రెడ్డి మరియు ఇద్దరు
....రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

టు,
2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది
మలిపెద్ది చంద్రశేఖర్ తండ్రి సుబ్బారాయుడు,
హౌస్ నెం 36-436, చిన్న చౌక్ దగ్గర,
అశోక్ నగర్, కడప టౌన్, వైఎస్ఆర్ కడప జిల్లా.

పై నెంబర్ దావా మరియు పిటిషన్‌లో మీపై పరిహారం కొరకు దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 07-10-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 07-10-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ,మీ వకీలు గారి ద్వారాగాని పైకోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావా మరియు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించ బడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 07-10-2025

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్ పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION - FTC) , BAPATLA.
IA.NO.534/2012,
IN
OS.NO.97/2008.

Between:
Dontireddy Jalajakshi ...Petitioner/Plaintiff
V/s
1.Maddiboina Somaiah (DIED) and others .....Respondents.

To
5th Respondent -
Maddiboina Jyothi, Do. Late Somaiah, Ro.Drivers Colony, Bapatla, Bapatla District.

పైనెంబరు పిటిషన్‌లో మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపిన తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున చివరిసారిగా పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపించమని శ్రీ కోర్టువారు ఆర్డర్ వేసి ఉన్నారు. కావున ది.29-10-2025వ తేదిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరుఅయి మీకు గల ఆక్షేపణలు చెప్పగలరు. లేనిచో మీపరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేది : 29-10-2025

ఇట్లు
పిటిషనర్ / వాది తరుపు అద్వకేటు,
సి.రవికుమార్, అద్వకేట్,
వివేకానంద కాలనీ, బాపట్ల,
సెల్ నెం:**9346208137.**

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No: 78/2020

అద్దంకి తిరుపతమ్మ ..... వాది
వర్సెస్
దగ్గుబాటి వెంకయ్య ఇతరులు .....ప్రతివాదులు

To
D2) దగ్గుపాటి శ్రీను, తండ్రి వెంకయ్య,
K.బిట్రగుంట గ్రామం, జరుగుమల్లి మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో రెండో ప్రతివాది వైన నీకు శ్రీకోర్టువారు అనేక పర్యాయములు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచుండట చేత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా తేది 29-10-2025నకు వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30గం మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయును లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ఉడుతా రవికుమార్
అద్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 417/2023

దద్దనాల హరిత .. వాది
వర్సస్
పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి .. ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా
పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి తండ్రి రంగారెడ్డి,
ఉద్యోగి, పాపినేని పల్లి గ్రామం మరియు పోస్టు,
అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 10-10-25 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ: 06-10-2025

ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ / వాది తరుపు అద్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం : **9948897433**

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No:319/2017

Between :
గుర్రపుసాల రామాంజనేయులు ...... వాది
Vs
షేక్ ఫరీద్ సాహెబ్ (Died) LRS
షేక్ సైదా వలి వగైరాలు ...... ప్రతివాదులు

To
1. షేక్ లాల్ భీ W/o లేటు ఫరీద్ సాహెబ్
(3వ రెస్పాండెంటు)
2. షేక్ లాల్ జాన్ S/o లేటు ఫరీద్ సాహెబ్
(4వ రెస్పాండెంటు)
3,4 రెస్పాండెంట్లు R/o డోర్ నెంబరు 15-180
కట్టక్రిందపాలెం, అద్దంకి టౌన్ మరియు మండలం,
బాపట్ల జిల్లా, అద్దంకి (D.M.C)

పై నంబరు దావాను వాది దావా పరిహారమును పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ ప్రతివాదిగా చూపబడిన షేక్ ఫరీద్ సాహెబ్ దావా పెండింగులో ఉండగా చనిపోయినందున అతనికి భార్య మరియు కుమారుడైన మిమ్ములను మిగతా వారసులతోపాటు I.A. No: 2325/2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 4 సి.పి.సి ప్రకారం చనిపోయిన 1వ ప్రతివాదికి వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన ఈ నెంబరు పిటిషనులో 3,4 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు అటులనే I.A.No:2324/2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 9 సి.పి.సి ప్రకారం చనిపోయిన 1వ ప్రతివాదికి వారసులను ఈ దావాలో పార్టీలుగా చేర్చుటకు జరిగిన కాలయాపనకు సంబంధించి ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్ -ఎసైడ్ చేయమని కోరుతూ వాది దాఖలు చేసిన ఈ పిటిషనులో 3,4రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు మరియు I.A. No:2250/2024 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్టివ్ ప్రకారం ఎబెట్ మెంట్ ఆర్డర్‌ను సెట్-ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేయవలసిన పిటిషన్ గురించి జరిగిన ఆలస్యమును కండోన్ చేయమని కోరుచూ వాది దాఖలు చేసిన ఈ పిటిషనులోను 3,4 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు ఈ విషయమై కోర్టు ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయవలసినదిగా శ్రీకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చిఉన్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల10-10-2025 వ తేది ఉదయం 10.30ని:లకు వాయిదా వేసియున్నందున పైకోర్టు వారి ఎదుట స్వయము గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలపవలెను. లేనియెడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

అద్దంకి
తేది:06-10-2025

ఇట్లు
పంచాగ్నుల రమేష్
వాది తరుపు అద్వకేట్,
అద్దంకి, బాపట్ల జిల్లా
సెల్ నెం: **99487 88290**

బైక్‌ను ఢీకొన్న అంబులెన్స్

ఇద్దరు యువకులు మృతి
ఎస్.కొత్తపల్లిలో ఘటన

ప్రజాశక్తి-పెద్దారవీడు / పెద్దదోర్నాల

అంబులెన్స్ వాహనం (108) ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ సంఘటన మండలంలోని ఎస్ కొత్తపల్లి గ్రామ సమీపంలోని సోమవారం సాయంత్రం జరిగింది. మృతి చెందిన యువకులు పెద్దదోర్నాల మండలం లోని రామచంద్రకోట గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. రామచంద్రకోట గ్రామానికి చెందిన బొమ్మనబోయిన కొండల రాజు(18), ధనంకుల లక్ష్మయ్య(23) ఇద్దరూ కలిసి మార్కా పురం మోటార్ సైకిల్‌పై వచ్చారు. పనులు ముగించుకున్న తరువాత రామచంద్ర కోటకు మోటార్ సైకిల్‌పై బయలుదేరారు. పెద్దారవీడు నుంచి ఓ వృద్ధుడిని వైద్యశాలకు తరలించేందుకు 108 అంబులెన్స్ వాహనం బయలుదేరింది. ఎస్ కొత్తపల్లి గ్రామ సమీపంలోని మలుపు వద్ద యువకులు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను ఢీకొంది. దీంతో కొండలరాజు, లక్ష్మయ్య అక్కడికక్కడే మృతి చెందారు. బొమ్మనబోయిన కొండలరాజు తండ్రి రాజయ్య కూడా గతంలో ఎస్ కొత్తపల్లి వద్ద జరిగిన రోడ్డులో ప్రమాదంలో మృతి చెందాడు. అప్పుడు భర్త, ఇప్పుడు కుమారుడు మరణించడంతో తల్లి రమణమ్మ బోరున విలపిస్తోంది. చేతికి అందివచ్చిన ధనంకుల లక్ష్మయ్య మృతితో తల్లిదండ్రులు రామక్రిష్ణయ్య, కొండమ్మ కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రమాద విషయం తెలుసు కున్న పెద్దారవీడు ఎస్ఐ వి సాంబశివయ్య సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం మార్కాపు రంలోని సర్వజన వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతి చెందిన కొండలరాజు

మృతి చెందిన ధనంకుల లక్ష్మయ్య

సమావేశంలో పాల్గొన్న ఎంపీ మాగుంట

పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీని వాసులు రెడ్డి పాల్గొన్నారు. సోమవారం ఢిల్లీ పార్లమెంట్ భవనం కమిటీ హాలులో జరిగిన సమావేశంలో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, కమిటీ సభ్యులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

శ్రీను మాస్టర్‌కు ఎమ్మెల్యే సన్మానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న దోర్నాల పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు మండ్ల శ్రీనివాసులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకొన్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం మార్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి.. శ్రీనివాసులును శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇమ్మడి కాశీనాథ్, ఎస్‌పి నాగరాజు, వీరారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మనస్తాపంతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరు మండల పరిధి కిష్కిందపాలెం గ్రామానికి చెందిన మునిపల్లి రాజేష్(30)అనే రైతు పంట నష్టం, ఆర్థిక ఇబ్బందుల కారణంగా మనస్తాపం చెంది ఆదివా రం పురుగుమందు తాగాడు. ఇది తెలిసిన కుటుంబ స భ్యులు రాజేష్‌ను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. అతడు చికిత్స పొందుతూ ఆసుపత్రిలో రాత్రి 10 గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు మృతుడి భార్య మునిపల్లి సరిత చెప్పారు. ఆమె ఇచ్చిన రిపోర్టు మేరకు కొల్లూరు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చీమకుర్తి మున్సిపాలిటీకి జిల్లాస్థాయి అవార్డు

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి మున్సిపాలిటీకి జిల్లా స్థాయి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవార్డు లభించింది. సోమవారం ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో చీమకుర్తి నగర పంచాయతీ పబ్లిక్ హెల్త్ శానిటరీ వర్కర్‌గా పనిచేస్తున్న కడియం సుబ్బరత్నం జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదగా స్వచ్ఛ వారియర్ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఉడా ఛైర్మన్, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న కడియం సుబ్బరత్నం

ఎమ్మెల్యే కందులకు సత్కారం

ప్రజాశక్తి-మార్కాపురం : డిఇఓ పూల్ భాషా పండితులకు పదోన్నతులు కల్పిచడంతో రాష్ట్రీయ పండిత పరిషత్ హర్షం వ్యక్తం చేసింది. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రవిచంద్ర కుమార్‌తో పాటు రాష్ట్ర సహాధ్యక్షులు జిఎల్ రమేష్‌బాబు, విశ్వం, అంజిరెడ్డి, చంద్రశేఖర్‌లు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని సోమవారం సత్క రించారు. సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భాషా పండితుల కల సాకారమైందన్నారు.

'స్వచ్ఛత' జీవన విధానంగా మారాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వచ్ఛత, స్వర్ణాంధ్ర ఆవిష్కరణపై ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు రచన, గాయకుడు నూకతోటి శరత్ స్వర కల్పన చేసిన పాటను కలెక్టర్ ఆవిష్కరించారు. అవార్డులు పొందిన చీమకుర్తి మండలం ఆర్.ఎల్.పురం గ్రీన్ అంబాసిడర్ కడియం రాజమ్మ, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆర్.సునీల్, ఎర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి.ఎడిదయ్య, మార్కాపు రం మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీపార్వతి, కొత్తపట్నం మండల ఏపీఎం విజయ కుమారి వారి అనుభవాలను పంచుకున్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు ఆహూతులన ఆకర్షించాయి. మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, డిఆర్‌ఓ బి.చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

బాపట్ల జిల్లా : ప్రజల ఆరోగ్యం, విద్యా, వైద్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారిం చిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదా నోత్సవం స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో సోమ వారం జరిగింది. వేడుకల ప్రారంభ సూచికగా జిల్లా కలెక్టర్ జ్యోతిని వెలిగించి, గాంధీజీ చిత్రపటానికి పుష్పమాలతో ఘనంగా నివాళులర్పించారు.

అవార్డుల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

అనంతరం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు ఎంపికైన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పగలు, రాత్రి తేడా లేకుండా క్లాప్ మిత్రులు పనిచేయడం ద్వారానే బాపట్ల జిల్లాకు విరివిగా అవార్డులు లభించాయని జిల్లా కలెక్టర్ ఈసందర్భంగా తెలిపారు. జిల్లాలో వివిధ రంగాలకు 49 అవార్డులు లభించడం సంతోషదాయకం అన్నారు. 146 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. గాంధీజీ స్ఫూర్తితో పారిశుధ్య కార్యక్రమాలు జిల్లాలో సమర్థంగా నిర్వహించామని ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. పారిశుధ్య కార్మికుల వల్లనే ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లు ఎం వెంకటరమణ, చిన్న శ్రీనివాసరావు ,బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, డిపిఓ ప్రభాకర్ రావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి , రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ భట్టు, వివిధశాఖల జిల్లా అధికారులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I No.**15329640X** Hav : **BHARATHA KUMAR CHEKODDI,** R/o, JAYARAMPURAM -Village, Vellupalli - Post, Giddalur - Mandal, Prakasam District, Andhra Pradesh, Pin: 523357, do hereby declare that I have changed my son's Name from **SAI PRATHAP YADAV CHEKODDI** to **SAI PRATHAP CHEKODDI** vide affidavit sworn be-fore Shaik Yasin Basha, Giddalur, public notary on Dated 04-10-2025.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, భట్టిప్రోలు గ్రామం, డోర్ నెం.20-108/1 కాపురస్తులు గాలి చినరాఘువులు గారి కుమారుడు గాలి సుబ్బారావు గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు భట్టిప్రోలు గ్రామ సర్వేనెం. 439/1 నందు 128. 1/4 చ.గ లు డాబా ఇంటి యొక్క ఓరిజి నల్ లింకు దస్తావేజు భట్టిప్రోలు రిజిస్ట్రార్ నెం. 562/1987 తేది 16-05-1987 ను ఫోటోస్టాట్ కాపీ లు పొందుటకు తీసుకెళ్ళు క్రమంలో భట్టిప్రోలు బస్ స్టాండ్ సెంటర్ వద్ద తేది 09-08-2025వ తేదిన పోగొట్టుకోవడమైనది. మా క్లయింటు సదరు దస్తావేజు ను ఎంత వెదకినను దొరికియుందలేదు. కావున పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయడమైనది. ఏమనగా సదరు పైచెప్పబడిన విక్రయ దస్తావేజ్ నెం.562/1987 తేది 16-05-1987 ఎవరికైన దొరికనయెడల ఈ నోటీసు తేది నుండి 7 రోజులలోపు నా క్లయింటును వారి మొబైల్ నెం. 9553951815 ద్వారా సంప్రదించి లేక ఈ క్రింది చిరునామాలో సంప్రదించి అయిన ఇవ్వవలసినదిగా కోరడమైనది.

రుద్రపాటి రత్నసాల్,
అడ్వకేట్, నోటరీ
లంకావారి వీధి, కొత్తపేట,
తెనాలి, సెల్ :9346368595

నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్), అద్దంకి వారి కోర్టులో
O.S. No. 42/2022

బిట్వీన్
1) గోరంట్ల కృష్ణయ్య
2) గోరంట్ల కాశి .... వాదులు
వర్సెస్
1) పల్లపాటి కామేశ్వరరావు మరియు ఇతరులు .... ప్రతివాదులు

టు :
డి4) మల్లాది వెంకట జయశ్రీ భర్త : హనుమంతరావు, గృహిణి, నివాసం: డోర్ నెం. 3-64, మెయిన్‌బజార్, కోణంకి గ్రామం, మార్టూరు మండలం, బాపట్ల జిల్లా - 523 260

పై నెంబరు గల దావాలో వాదులు మీపై మరియు ఇతరులపై దావా వేసినారు. సదరు దావాలో మీకు పలు పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు నోటీసును పేపరు ప్రకటన ద్వారా అందజేయమని శ్రీ కోర్టువారు ది. 15-10-2025వ తేదీనకు వాయిదా వేసినారు. కావున ది. 15-10-2025వ తేదీన మీరు గానీ, మీ తరఫు న్యాయవాది గారు గానీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై తమ ఆక్షేపనలను తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమున విచారణ జరిపి తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 15-10-2025

ఇట్లు
పి.రఘురాం,
వి.కృష్ణయ్య,
ఐ.యల్లమందరావు,
అడ్వకేట్స్, బాపట్ల.

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No: 1631/2022 in O.S.No. 546/2020

ఆంధ్రాబ్యాంక్ @ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, ఒంగోలు
REP. BY బ్రాంచ్ మేనేజర్ - పిటిషనర్
Vs.
శ్రీ వరసిద్ధి ఆటోమొబైల్స్ Rep. by నిమ్మగడ్డ జితేంద్ర బాబు, వగైరాలు - రెస్పాండెంట్స్

To,
R1: శ్రీ వరసిద్ధి ఆటోమొబైల్స్, Rep. by నిమ్మగడ్డ జితేంద్ర బాబు, వయసు 40 సంll, హిందూ, వ్యాపారం, నివాసం: డి.నెం. 8-121, మెయిన్ రోడ్, పొదిలి, ప్రకాశం జిల్లా.
R2: నిమ్మగడ్డ జితేంద్ర బాబు, వయసు 40 సంll, హిందూ, వ్యాపారం, నివాసం, డి.నెం.8-121, మెయిన్ రోడ్, పొదిలి, ప్రకాశం జిల్లా అను వారికి

వాది పై నెంబరు దావాలో 3వ ప్రతివాది ఐన ఓగిరాల రమణా రెడ్డి మరణించినందున వారి వారసులను చేర్పించమని పై నెంబరు పిటీషను దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేది:10.10.2025 ఉదయం గంll10.30 నిllలకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

స్థలం : ఒంగోలు, తేది: 05-10-2025

ఇట్లు : ముదివర్తి రాఘవ రావు
పెళ్లూరి వసుంధర,
మోటుపల్లి రేణుకాదేవి
అడ్వకేట్, సీతారాంపురం, ఒంగోలు.
సెల్: 9490952792

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No: 1630/2022 in O.S.No. 546/2020

ఆంధ్రాబ్యాంక్ @ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, ఒంగోలు
REP. BY బ్రాంచ్ మేనేజర్ - పిటిషనర్
Vs.
శ్రీ వరసిద్ధి ఆటోమొబైల్స్ Rep. by నిమ్మగడ్డ జితేంద్ర బాబు, వగైరాలు - రెస్పాండెంట్స్

To,
R1: శ్రీ వరసిద్ధి ఆటోమొబైల్స్, Rep. by నిమ్మగడ్డ జితేంద్ర బాబు, వయసు 40 సంll, హిందూ, వ్యాపారం, నివాసం: డి.నెం. 8-121, మెయిన్ రోడ్, పొదిలి, ప్రకాశం జిల్లా.
R2: నిమ్మగడ్డ జితేంద్ర బాబు, వయసు 40 సంll, హిందూ, వ్యాపారం, నివాసం, డి.నెం.8-121, మెయిన్ రోడ్, పొదిలి, ప్రకాశం జిల్లా అను వారికి

వాది పై నెంబరు దావాలో 3వ ప్రతివాది ఐన ఓగిరాల రమణా రెడ్డి మరణించినందున వారి వారసులను చేర్పించమని పిటీషను దాఖలు చేయుటలో ఆలస్యము జరిగినందున అబేట్మెంట్ అయినందున సదరు అబేట్మెంట్ రద్దు పరచమని పై నెంబరు పిటీషను దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేది:10.10.2025 ఉదయం గంll10.30 నిllలకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

స్థలం : ఒంగోలు, తేది: 05-10-2025

ఇట్లు : ముదివర్తి రాఘవ రావు
పెళ్లూరి వసుంధర,
మోటుపల్లి రేణుకాదేవి
అడ్వకేట్, సీతారాంపురం, ఒంగోలు.
సెల్: 9490952792

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No: 1629/2022 in O.S.No. 546/2020

ఆంధ్రాబ్యాంక్ @ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, ఒంగోలు
REP. BY బ్రాంచ్ మేనేజర్ - పిటిషనర్
Vs.
శ్రీ వరసిద్ధి ఆటోమొబైల్స్ Rep. by నిమ్మగడ్డ జితేంద్ర బాబు, వగైరాలు - రెస్పాండెంట్స్

To,
R1: శ్రీ వరసిద్ధి ఆటోమొబైల్స్, Rep. by నిమ్మగడ్డ జితేంద్ర బాబు, వయసు 40 సంll, హిందూ, వ్యాపారం, నివాసం: డి.నెం. 8-121, మెయిన్ రోడ్, పొదిలి, ప్రకాశం జిల్లా.
R2: నిమ్మగడ్డ జితేంద్ర బాబు, వయసు 40 సంll, హిందూ, వ్యాపారం, నివాసం, డి.నెం.8-121, మెయిన్ రోడ్, పొదిలి, ప్రకాశం జిల్లా అను వారికి

వాది పై నెంబరు దావాలో 3వ ప్రతివాది ఐన ఓగిరాల రమణా రెడ్డి మరణించినందున వారి వారసులను చేర్పించమని పిటీషను దాఖలు చేయుటలో ఆలస్యము జరిగినందున సదరు ఆలస్యమును మన్నించమని పై నెంబరు పిటీషను దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేది:10.10.2025 ఉదయం గంll10.30 నిllలకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

స్థలం : ఒంగోలు, తేది: 05-10-2025

ఇట్లు : ముదివర్తి రాఘవ రావు
పెళ్లూరి వసుంధర,
మోటుపల్లి రేణుకాదేవి
అడ్వకేట్, సీతారాంపురం, ఒంగోలు.
సెల్: 9490952792

వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

కల్తీ విత్తనాలు నివారించాలి : సిపిఎం

ప్రజాశక్తి - కొల్లూరు

కల్తీ విత్తనాలు నివారించాలని కోరుతూ సిపిఎం నాయకులు బొనిగల సుబ్బారావు ఆధ్వర్యంలో తహశీల్దారు బి వెంకటేశ్వర్లు, ఎఒ వి నరేంద్ర బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతరం గ్రామంలోని దాదాపు 500 ఎకరాల్లో సాగు చేసిన వరి పంట కల్తీ వరి విత్తనాలు ఎక్కువగా ఉండటంతో రైతులు ఎకరాకు 5నుండి 6 క్వింటాలు నష్టం వస్తుందని తెలిపారు. అందువలన తగిన నష్ట పరిహారం ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో ధూళిపూడి రవి, జాలాది సాయిబాబా, శ్రీనివాసు పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న శివప్రసాద్

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - రేపల్లె

సీఎం సహాయనిధి పేదలకు ఒక వరం వంటిదని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో 17 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి రూ.19,73,149 విలువైన చెక్కులు సోమవారం అందజేశారు. సిఎం చంద్రబాబు నాయుడు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రూరల్ కన్వీనర్ రామాంజనేయులు, నర్రా సుబ్బయ్య, ధర్మ తేజ పాల్గొన్నారు.

యుబి మేనేజర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

జీవాల పెంపకందారులకు రుణాలు

ప్రజాశక్తి - వేటపాలెం

గొర్రెలు, మేకలు పెంపకం దారులకు మేత, మందులు, షెడ్ల నిర్వహణ రుణాలు ఇవ్వాలని గొర్రెలు, మేకల సొసైటీ నాయకులు, సంఘ జిల్లా కార్యదర్శి బుర్రి ఆంజనేయులుతో కలిసి మేనేజర్‌కు వినతి పత్రం సోమవారం ఇచ్చారు. గ్రామంలోని గొర్రెల సొసైటీలో 40 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. వీరందరికీ సొంత మందలు ఉన్నా యని, అందువల్ల బ్యాంకుల ఉన్నతాధికారులు ఎల్‌డిఎం రుణాలిస్తామని తమ సంఘానికి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సొసైటీలు అర్జీలు పెట్టుకున్న వారందరికీ రుణాలు ఇవ్వాలని కోరారు. బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ అర్హులై సిబిల్ సక్రమంగా ఉన్నవారికి పరిశీలించి రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ పి కొండయ్య, గ్రామ సొసైటీ అధ్యక్షులు రవి కుమార్, నక్కల జనార్దన్, వడ్డమూడి వెంకట్రావు, ఆలా సుబ్బయ్య, మద్దిబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

9న మండల సమావేశం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 9న ఉదయం ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఒ డి ఈశ్వరమ్మ తెలిపారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష చేయనున్నట్లు తెలిపారు. జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

'కాటూరి'కి డాక్టర్ సర్వేపల్లి ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు కాటూరి నాగేశ్వరరావుకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారం అవార్డు అందజేశారు. కెవిఆర్ అండ్ విజయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగేశ్వరరావుకు ప్రతిభ పురస్కారం అవార్డు మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు చేతుల మీదుగా అందుకున్నారు. గుంటూరు వెంకటేశ్వర మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో కాటూరి నాగేశ్వరరావును అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ గోపి మూర్తి, ఉన్నత విద్య శాఖ వైస్ ఛైర్మన్ కె రత్నషీలామణి, డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ ఎన్ వీర ప్రకాష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జనవిజ్ఞాన వేదిక, ఉత్తమ ఉపాధ్యాయునిగా విశేష సేవలు అందించిన కాటూరి నాగేశ్వరరావుకు అవార్డు అందడం పట్ల జెవివి నాయకులు అభినందించారు. రాష్ట్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇంకొల్లు రంగారావు, పలువురు ఉపాధ్యాయులు నాగేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు.

ప్రతిభా పురస్కారం అందుకున్న కాటూరి నాగేశ్వరరావు

విద్యార్థుల ఆరోగ్య రక్షణకు కృషి

ప్రజాశక్తి - కనిగిరి

పట్టణంలోని మాచవరం సమీపంలో గల మహాత్మ జ్యోతిబా పూలే బిసి వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థుల కోసం ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థుల విద్యా ప్రగతి, ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగం సమాజ అభివృద్ధికి మూల స్తంభమని అన్నారు. బీసీ విద్యార్థులు ఉన్నత విద్యలో ముందుకు సాగేందుకు సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులతో స్నేహ పూర్వకంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. హాస్టల్ ప్రాంగణంలో పరిశుభ్రత, ఆహార నాణ్యత, తాగునీటి పరిస్థితులు పరిశీలించారు. విద్యార్థులు శ్రద్ధగా చదివేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు, బీసీ సంక్షేమ విభాగ అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌ఓ ప్లాంటు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

పెదపులివర్రు రహదారి అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు నుండి అక్కవారిపాలెం మీదుగా పెద్దపులివర్రు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు ఏర్పడిన గుంతలు పూడ్చి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోళ్ల నాగరాజు స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందించారు. భట్టిప్రోలు రైల్వే గేటు నుండి రైల్వే స్థలంలో వేసిన రోడ్డు గుంటలు పడి ప్రయాణికులు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని, పెద్ద పులివర్రు వెళ్లే దారిలో మూసివేసిన రైల్వేగేట్ దగ్గర నుండి ముడురు కాలవ వరకు ఆర్ అండ్ బి రోడ్డు కూడా గుంతలు పడి రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారిందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆ రోడ్డులో వెళ్లాలంటే ఇబ్బందిపడుతున్నారు. ప్రయాణం కష్టంగా ఉందని అక్కివారిపాలెం, పెద్దపులివర్రు ప్రజలు రోజువారి అవసరాలకు ఉద్యోగస్తులు, పనులు చేసుకునేవారు భట్టిప్రోలు రావడానికి ఈ దారే ప్రధాన మార్గంగా ఉపయోగిస్తున్నారని అన్నారు. పెనుమూడి నుండి భట్టిప్రోలు వచ్చే వారు కూడా ఈ రోడ్డు నుండే ఎక్కువ మంది ప్రయాణం చేస్తుంటారని, ఇటీవల ఆ రోడ్డులోని గుంతలు కొంతమేర మాత్రమే పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేసి మిగిలిన రోడ్డు మరమ్మతులు చేయకుండా వదిలేశారని అన్నారు. కావున ప్రయాణికుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి ఆర్ అండ్ బి రోడ్డు, రైల్వే స్థలంలో వేసిన రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు నాగరాజు

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని లతా హాస్పిటల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించటం తోపాటుగా మానవతా సేవలు నిరంతరం కొనసాగుతాయని డాక్టర్ రాజ కుమార్ తెలిపారు. ఆయన స్వయంగా రూ.15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లతా హాస్పిటల్ స్థాపననాటి నుంచి సేవా కార్యక్రమాలు జీవితంలో భాగమయ్యాయని అన్నారు. ప్రతి ఏటా వైద్య, రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు చిన్న సహాయం చేసినా అది వారి జీవితంలో పెద్ద మార్పు తీసుకువస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు డాక్టర్ రాజకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లతా హాస్పిటల్ సిబ్బంది, సేవా ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేస్తున్న డాక్టర్ రాజ్ కుమార్

అవార్డు అందుకుంటున్న అంగనవాడీ కార్యకర్త శ్రీదేవి

స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్‌కు మండలానికి చెందిన ఇద్దరు కార్మికులు ఎంపికయ్యారు. బాపట్లలో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు సోమవారం అందుకున్నారు. మండలంలోని రామకూరుకు చెందిన గ్రీన్ అంబాసిడర్ వేటగిరి పోలయ్యకు జిల్లా స్థాయిలో అవార్డు అందజేశారు. నూజిల్లపల్లికి చెందిన అంగన్‌వాడి కార్యకర్త శ్రీదేవి అవార్డుకు ఎంపికయ్యారు. వీరిద్దరికీ బాపట్లలో అవార్డులు అందజేసినట్లు ఎంపిడిఒ స్వరూపారాణి తెలిపారు. అవార్డులు పొందిన పోలయ్య, శ్రీదేవిలను ఎంపిడిఒ స్వరూపారాణి తోపాటు డిప్యూటీ ఎంపిడిఒ కె సుమంత్, రామకూరు పంచాయతీ కార్యదర్శి ఎం శిరీష, అంగన్‌వాడి సూపర్వైజర్లు పద్మజ, జయప్రద అభినందించారు.

అర్జీలు స్వీకరిస్తున్న రేపల్లె ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి

ప్రజల అర్జీలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రేపల్లె

ఫిర్యాదుదారులు సంతృప్తి చెంది, సమస్యలు పునరావృతం కాకుండా చట్ట పరిధిలో విచారణ చేసి పరిష్కరించాలని ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి సూచించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఏడుగురు వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. నిర్ణీత గడువులోపు సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

అన్నదానం నిర్వహిస్తున్న స్నేహ హస్తం సభ్యులు

ఉచిత భోజన వసతి

ప్రజాశక్తి - కనిగిరి

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి బంధువులు, నిరాశ్రయులు, మతిస్థిమితం లేని వృద్ధులకు ఆహారం అందించారు. ట్రస్ట్ అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలు, డయాలసిస్ చేయించుకునే కిడ్నీ వ్యాధిగ్రస్తులు, పేదలకు తమ వంతు సేవ అందిస్తామని అన్నారు. ఆకలితో ఉన్న పేదవారికి ఆహారం ఇవ్వడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. స్నేహహస్తం సభ్యులు మీరా మొహిద్దీన్, మోహన్ కుమార్, సందీప్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

ఈకేవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి - పంగులూరు

ఎంపిడిఒ కె స్వరూపారాణి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే వేతనదారులంతా మంగళవారం సాయంత్రంలోపు ఈకేవైసీ చేయించుకోవాలని ఎంపిడిఒ కె స్వరూపారాణి తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈకేవైసీ చేయించుకున్న వారికే ఉపాధి హామీ పని ఉంటుందని చెప్పారు. ఒకవేళ ఈకేవైసీ చేయించుకోని వారు పనికి వచ్చిన వారికి హాజరు వేయరని, పనిచేసిన వృథా అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎపిఒ సంతోషం పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు మంత్రి లోకేష్ దృష్టికి..

యుటిఎఫ్ సభలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటినీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చెప్పారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి శ్రీరాములు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో పాటు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం మొదలైంది. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనేతర సమస్యలతో ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసునన్నారు. ఈ విషయం మంత్రి లోకేష్‌కు వివరిస్తానని చెప్పారు. ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. పదో తరగతిలో 580 మార్కులు దాటిన ప్రభుత్వ పాఠశాలలకు తన సొంత నిధులు రూ.లక్ష బహుమతిగా ఇస్తానని చెప్పారు.

జ్యోతి ప్రజ్వలనలో ఎమ్మెల్యే కందుల

మార్కాపురం డిఎస్‌పి డాక్టర్ యు నాగరాజు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఒద్దుల వీరారెడ్డి మాట్లాడారు. అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముత్తోజు సుధాకర్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వెన్నా చిన్న వెంకటేశ్వర్‌రెడ్డి, వి కొండయ్య, పి శ్రీరాంశెట్టి, ఎం పావని, జివి కృష్ణారెడ్డి, ఎం శ్రీనివాసులు, ఎ శ్రీనివాసులు, ఎస్ఎండి రఫీ, బాలగురవయ్యలతో పాటు వివిధ మండలాలకు చెందిన మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి పివి కృష్ణారావు, ప్రముఖ సైకాలజిస్ట్, యుటివి సిఇఓ శివ రాచర్ల, పెద్దారవీడు ఎంఇఒ-1 పి శ్రీనివాసులు, పెద్దదోర్నాల ఎంఇఒ-1 బి మస్తాన్‌నాయక్, స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖరరెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, జెవివి జిల్లా అధ్యక్షుడు యు వెంకటరావు, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమామహేశ్వరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజసులోచన, సీనియర్ నాయకులు పి ప్రభాకర్, మార్కాపురం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి జయరామిరెడ్డి, వి రాజేష్, పెద్దారవీడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి చెన్నారెడ్డి, ఆర్‌పిబి శ్రీనివాస్, తర్లుపాడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖరయ్య, డి వెంకటరెడ్డి, పెద్దదోర్నాల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం నాగేశ్వరరావు, శ్రీకాంత్, నాయకులు ఆర్‌పి నాసరయ్య, వై పాపయ్య, జడ్ఆర్‌యుసిసి సభ్యులు గాయం వెంకట నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ పత్తి రైతులకు మద్దతుగా ఏపి రైతు సంఘం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడారు. పత్తి కొనుగోలు సీజన్ ముగియనున్నా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భించాలని, దళారీ వ్యవస్థ నుంచి రైతులను కాపాడాలని సోమయ్య డిమాండ్ చేశారు. అనం తరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఓ రవీంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మార్కాపురం మండల కార్యదర్శి గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, తర్లుపాడు మండల రైతు సంఘం కన్వీనర్ ఏరువ పాపిరెడ్డి, పెద్దారవీడు మండల కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, రైతులు బానోతు లక్ష్మీనాయక్, కాశిరెడ్డి, వెంకటరమణ, బాబు, నాగేశ్వరరావు, ఒర్సు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఫీజు బకాయిలు విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్

ప్రజాశక్తి-పొదిలి

రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థలకు బకాయి ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి రామ్మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ సమావేశం పొదిలిలోని యూటీఎఫ్ కార్యాలయం లో జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు పి రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ.6,400 కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్‌లో వుంటే ప్రభుత్వం రూ.400 కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయని కారణంగా విద్యార్థులకు ఒకవైపు పరీక్షలు ఒత్తిడి, మరోవైపు ఫీజుల ఒత్తిడితో వారి కుటుంబాలలో ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి తన శాఖకు సమయం కేటాయించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి, జిల్లా నాయకులు సిహెచ్ వినోద్ మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు విజయ్, సాయి, గంగాంజి కుమార్, దేవ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి రామ్మోహన్

ఉత్తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మద్దిపాడు

ప్రజాశక్తి-మద్దిపాడు

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉత్తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మద్దిపాడు ప్రాథమిక వైద్యశాల ఎంపికయింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ చేతుల మీదగా అవార్డును డాక్టర్ శ్రావణ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ అవార్డును అందుకున్న వారిలో హెల్త్ సూపర్‌వైజర్ బాలకోటయ్య, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, స్టాఫ్ నర్స్ సృజరాని, అరుణకుమారి ఉన్నారు.

అవార్డును అందుకుంటున్న డాక్టర్ శ్రావణ్ కుమార్

ఉత్తమ అంగన్‌వాడీ కేంద్రాలకు అవార్డులు

ప్రజాశక్తి-మద్దిపాడు

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డులకు అన్నంగి-3, లింగంగుంట-1 అంగన్‌వాడీ కేంద్రాలు ఎంపికయ్యాయి. ఈ మేరకు సోమవారం ఒంగోలులో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఇవాంజలిన్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న అంగన్‌వాడీలు

దర్శి బస్టాండులో మంచినీటి వసతి ఏర్పాటు

ప్రజాశక్తి-దర్శి: హబీబుల్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దర్శి ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఉచిత మంచినీటి వసతి కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఏపిఎస్ఆర్టీసీ పొదిలి డిపో మేనేజర్ శంకర్ రావు, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్, ఎం మీరా బేగ్‌లు మంచినీటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిపో మేనేజర్ శంకర్‌రావు మాట్లాడుతూ హబీబుల్లా ఫౌండేషన్ అధినేత కరీముల్లా బేగ్ సేవలను కొనియాడారు. పొదిలి ఆర్టీసీ బస్టాండ్‌లో గత రెండేళ్లుగా మినరల్ వాటర్‌ను కొనసాగిస్తూ, దర్శి ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీటి ట్యాంకును ప్రారంభించినందుకు బేగ్ సోదరులను అభినందించారు.

పిపిపి విధానం వద్దు

- ప్రభుత్వ ఆధీనంలో మెడికల్ కళాశాల నిర్వహణ సాగాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో పరిరక్షణ కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం సమీపంలోని రాయవరం వద్దగల ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్వహణను ప్రభుత్వ ఆధీనంలో సాగించాలని 'మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ' డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో సోమవారం అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. పిపిపి విధానంతో ప్రభుత్వం ముందుకుపోతే మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించింది. పెద్దఎత్తున జన సమీకరణతో ఆందోళనకు వెనుకాడబోమని పేర్కొంది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ 'ప్రైవేటు పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్' (పిపిపి) విధానంతో ప్రజలకు నష్టం తప్ప ప్రయోజనం లేదన్నారు. ప్రైవేటు వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు అమాయకంగా లేరని తేల్చి చెప్పారు. పిపిపితో వైద్య విద్య, ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షలా మారనుందన్నారు. ప్రజల మద్దతుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలను కాపాడుకుంటామన్నారు. ప్రజలను చైతన్య పరిచేందుకు కార్యక్రమాలు మొదలు పెట్టాలని తీర్మానించారు. ప్రభుత్వం పిపిపి విధానానికి స్వస్తి చెప్పకపోతే పెద్దఎత్తున ఆందోళనకు సిద్ధమేనని హెచ్చరించింది. అనంతరం సబ్ లెక్టర్ కార్యాలయంలో ఏఓ రవీంద్రారెడ్డికి వినతి పత్రాన్ని పరిరక్షణ కమిటీ అందజేసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం తరపున డి సోమయ్య, డికెఎం రఫీ, సిపిఐ తరపున అందె నాసరయ్య, షేక్ కాశిం, ఆమ్ ఆద్మి పార్టీ తరపున వి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపిజె తరపున ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, ఏపి రైతు సంఘం తరపున దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, యేర్వ పాపిరెడ్డి, గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశం

శిశువు పాద వైకల్యానికి చికిత్స

ప్రజాశక్తి- యర్రగొండపాలెం

శిశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ముబీనా

నవజాత శిశువులో పుట్టుకతో ఉన్న పాద వైకల్యాన్ని గుర్తించి యర్రగొండ పాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సోమవారం కీళ్ల, ఎముకల వైద్య నిపుణురాలు డాక్టర్ షేక్ ముబీనా పర్యవేక్షణలో వైద్య చికిత్సలు అందించారు. శిశువు పాదం వంకరగా ఉండటం, నడకకు అడ్డంకి కలిగించేలా ఉండటాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు వైద్యశాలలో డాక్టర్‌ను సంప్రదించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ ముబీనా మాట్లాడుతూ ఈ రకమైన పాద వైకల్యాలను క్లబ్ ఫుట్ అని అంటారని, ఇది సాధారణంగా పుట్టుకతో వచ్చే ఒక సమస్య అన్నారు. అయితే సమయానుసారంగా సరైన పద్ధతుల్లో చికిత్స అందిస్తే శిశువు సాధారణంగా నడవగలుగుతాడని తెలిపారు. ప్రస్తుతం తాము పోన్సెట్టి టెక్నిక్ ద్వారా ప్లాస్టర్ వేయడం మొదలు పెట్టామని, ఇది సురక్షితమైన, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన చికిత్సా విధానమని తెలిపారు. ఈ చికిత్సలో భాగంగా ప్రతి వారం ఒకసారి ప్లాస్టర్ వేయడం ద్వారా శిశువు పాదాన్ని సహజ స్థితికి తీసుకువస్తామని ఆమె వివరించారు.

పారిశుద్ధ్య కార్మికుడికి అవార్డు

ప్రజాశక్తి-పొదిలి

అవార్డు అందుకుంటున్న నాగేశ్వరరావు

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ తరపున స్వచ్ఛ వారియర్ అవార్డును పొదిలి మున్సి పాలిటీకి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు గాలిముట్టి నాగేశ్వరరావు అందుకున్నారు. సోమవారం ఒంగోలులో జరిగిన ఒక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఉడా చైర్మన్ షేక్ రియాజ్ చేతుల మీదుగా స్వచ్ఛ వారియర్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు, మేనేజర్ షేక్షావలి పాల్గొనగా స్వచ్ఛ వారియర్ అవార్డు అందుకున్న బాప్టిస్ట్‌పాలేనికి చెందిన గాలిముట్టి నాగేశ్వరావును మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

బస్సులు లేక ప్రయాణికులు విలవిల

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దసరా సెలవులు ముగించుకొని విద్యార్థులు, బంధుమిత్రులు తిరిగి వారి గ్రామాలకు, గుంటూరు, విజయవాడకు ప్రయాణాలకు సిద్ధమయ్యారు. దీంతో ఉదయం 6 గంటల నుంచి బస్టాండ్ అంత కిటకిటలాడింది. ఈ సమయంలో దోర్నాల నుంచి గుంటూరు వెళ్లే బస్సు ఒక్కటే కావడంతో ప్రయాణికుల రద్దీకి అది సరిపోలేదు. దీంతో ఇబ్బందులు పడ్డారు. విజయవాడకు మరొక బస్సు వేయాలని అధికారులకు మొరపెట్టుకున్నా స్పందించలేదని ప్రయాణికులు వాపోయారు. ఓవర్‌లోడ్ అవుతుండడంతో ప్రయాణికులు జారిపడతారేమోనని డ్రైవర్లు, కండక్టర్లు ఆందోళన చెందుతున్నారు. బస్సు ఆగేంతవరకు కూడా ప్రయాణికులు ఉండకుండా స్లో చేసే లోపు బస్సు వెంటపడుతున్నారు. అధికారులు స్పందించి ప్రయాణికులరద్దీని బట్టి ఉదయసమయంలో మరోబస్సువేయాలని కోరుతున్నారు.

నీటితో నిండిన శివాలయం గర్భ గుడి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడులోని త్రిపురాంతక స్వామి వారి ఆలయానికి ఒకపక్క భారీ వర్షపు నీరు, మరొక పక్క పెద్ద చెరువు నిండి అలుగు పారి శివాలయం ముందు వైపున గల వంతెనలో తూములు చెత్తా చెదారాలతో మూసుకుపోవడంతో ఆలయం లోకి నీరు చేరింది. వర్షపు నీరు ఆలయం ముందువైపున గల కాలువ గుండా పోకుండా శివాలయంలోకి, గర్భగుడి లోపలికి ప్రవేశించింది. శివాలయం గర్భగుడి లోతట్టులో ఉండటంతో భారీ వర్షాలకు తరచూ ఆలయంలోకి నీరు ప్రవహిస్తోంది.

భాస్కరరెడ్డిని కలిసిన ఆదినారాయణరెడ్డి

'చెవిరెడ్డి'ని కలసిన 'గాండ్లపర్తి'

ప్రజాశక్తి - హనుమంతునిపాడు

ఎపి లిక్కర్ స్కాం కేసులో అక్రమంగా అరెస్టుయిన మాజీ శాసన సభ్యులు, వైసిపి ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని విజయవాడ ఎసిబి కోర్టు ప్రాంగణంలో యర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్‌తో కలసి వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి మర్యాద పూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి పార్టీ పరిస్థితులపై ఆరా తీశారు.

కొనకనమిట్ల ఎస్‌ఐగా శ్రీకాంత్

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ఎస్‌ఐగా శ్రీకాంత్

నూతన ఎస్‌ఐగా శ్రీకాంత్ బుధవారం బాధ్యత చేపట్టారు. ఒంగోలు డిటిపి నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ అందు బాటులో ఉంటానని తెలిపారు. ఫిర్యాదు దారులు అధైర్య పడకుండా తమ వద్దకు వచ్చి సమస్యలు చెప్పుకోవచ్చని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సిబ్బంది నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఆయనను స్టేషన్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పరిచయం చేసుకొని అభినందనలు తెలిపారు.

ఎస్ఐ శ్రీకాంత్‌ను సత్కరిస్తున్న టిడిపి నాయకులు

ఎస్ఐ శ్రీకాంత్‌కు టిడిపి నేతల అభినందన

ప్రజాశక్తి-కొనకనమిట్ల

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శ్రీకాంత్‌ను టిడిపి నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలవ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి జావాజి బాషాపతినాయుడు, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, భీమాంజనేయరెడ్డి, నిశనం డేవిడ్, కోడె గురవయ్య ఉన్నారు.

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ లలిత సాగర్

చినకోటయ్య చిత్రపటానికి నివాళి

ప్రజాశక్తి-తాళ్ళూరు

మండలం కొర్రపాటివారిపాలెం టిడిపి నాయకులు కోట చిన్నకోటయ్య ఇటీవల మృతి చెందగా ఆయన పెద్దకర్మ సోమవారం నిర్వహించారు. కోట చిన్నకోటయ్య చిత్రపటానికి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్యదర్శులు మానం రమేష్‌బాబు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, కొర్రపాటివారి పాలెం సర్పంచ్ కొర్రపాటి శ్రీదేవి, రామయ్య, కైపు రామకోటిరెడ్డి, క్లస్టర్ నాగార్జునరెడ్డి, పిన్నిక రమేష్ ఉన్నారు.

వర్షాలకు పొంగి పొర్లుతున్న వాగులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇంకొల్లు, కారంచేడు మండలాల్లోని పలు వాగులు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పొంగి ప్రవహించాయి. ఇంకొల్లు మండలం వంకాయలపాడు వద్ద కప్పలవాగు పొంగి ప్రవహిస్తుంది. దీంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో తహశీల్దారు వి శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది వాగును పరిశీలించారు. వాగులోకి ఎలాంటి వాహనాలు ప్రవేశించకుండా ఎవరిని వాగు దాట నీయకుండా విఆర్‌ఒ, పోలీసు కానిస్టేబుల్‌తో పహారా నిర్వహించారు. ఉధృతంగా పొంగిపొర్లుతున్న వాగు నుంచి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఆటో వాహన దారులు ప్రయాణికుల వద్ద అదనపు రుసుం గుంజారు. ప్రతిరోజు పర్చూరు నుండి ఇంకొల్లుకు ఆటో చార్జి రూ.30 తీసుకుంటారు. ఆర్టీసీ బస్ టికెట ఇదేదరతో కొనసాగుతుంది. వాగు ప్రవాహం ఆటంకంతో పర్చూరు నుంచి వంకాయలపాడు వరకు ప్రయాణికుల వద్ద రూ.30, వాగు రెండవ వైపు ఉన్న అడ్డరోడ్డు నుంచి ఇంకొల్లుకు రూ.25 నుంచి రూ.30 వసూలు చేశారు. వాగు ఉధృతి తగ్గినందున ఎలాంటి ప్రమాదం జరగదని పెద్ద వాహనాలు అనుమతించారు. దీంతో ఆర్టీసీ బస్సులు నడిచాయి. ఇదే వర్షాలకు ఇంకొల్లు మండలం హనుమోజిపాలెం, కారంచేడు మండలం జరుబులవారిపాలెం మధ్య వాగు ప్రవహించింది. జరుబులవారిపాలెం, కేశవరపాడు వాగు కూడా ప్రవహించింది. కేశవరంపాడు, స్వర్ణపాలెం ఊరు వెంబడి వాగులు ప్రవహించాయి. ఎలాంటి ప్రమాదకరమైన స్థాయిలో వాగు ప్రవాహేలు లేకపోవడంతో వాహనాలు, బస్సులు, ద్విచక్ర వాహనాలు, పాదచార్ల ప్రయాణంకు మాత్రం ఆటంకం కలగలేదు. నక్కల పాలెం, నాగళ్ళ మధ్య ఉన్న నక్క వాగు, నాగళ్ళ ఊరు బయట ఉన్న ఊర వాగులు ఉధృతంగా ప్రవహించాయి. ఈ వాగుల ప్రవాహం కూడా ఎలాంటి ప్రమాద స్థాయి లేక పోవడం వల్ల వాహన ప్రయాణం బస్సు ప్రయాణాలు యధావ విధిగా జరిగాయి. వివిధ గ్రామాల పొలాల్లో నిలిచిన నీళ్ల సోమవారం కురిసిన వర్షానికి ఇంకొల్లు, పర్చూరు, కారంచేడు మండలంలోని గ్రామాల్లో అక్కడక్కడ వేసిన పంట పొలాలతోపాటు దుక్కుల్లో నీళ్లు చేరాయి. కొన్నిచోట్ల చెరువులను తలపించాయి.

వాగును పరిశీలిస్తున్న ఇంకొల్లు తహశీల్దారు

జిఎస్‌టి తగ్గింపు పేదలకు ప్రయోజనం

ప్రజాశక్తి - బట్టిప్రోలు

సూపర్ జీఎస్టీతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్థానిక రథం సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, పూనుగుంట్ల సాయి బాబా, వాకా శేషుబాబు, వేములపల్లి జగన్నాధరావు, ఊస రాజేష్, ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ పాల్గొన్నారు.

కర్లపాలెం : జీఎస్టీ తగింపు వలన పేద, మధ్యతరగతి వర్గాల వారికీ ఎంతో ప్రయోజనమని ఎంపిడిఒ ఎ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టి సూపర్ సేవింగ్స్‌పై విద్యార్థులకు అవ గాహన కల్పించారు. ఈఒపిఆర్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దర్శి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' అవగాహన కల్పించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కె ప్రభుదాస్ మాట్లాడుతూ దేశంలో అంతకు ముందు ఉన్న అనేక పరోక్ష పన్నుల స్థానంలో కొత్తరకం పన్నును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె నరేష్, సిహెచ్ ప్రవీణ, డాక్టర్ గంధం వేణు, డాక్టర్ ఎ నగేష్, కె రవీంద్ర, జి రమేష్, ఎం రామచంద్రయ్య, టి వెంకటేశ్వర్లు, సౌరీలమ్మ, జి రమేష్‌బాబు, వైవి రమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - అద్దంకి

గ్రంథాలయ భవన సాధన సమితి ఆధ్వర్యంలో ఆధునిక గ్రంథాలయాలు ఆవశ్యకత అనే అంశంపై తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో వ్యాసరచన పోటీలు స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు నిర్వహించారు. 129 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. ప్రతి విద్యార్థికి ఒక ఎగ్జామ్ ప్యాడ్ బహుకరించారు. ఎంఇఒ కెవి శ్రీనివాసరావు బొమ్మనంపాడు పాఠశాల హెచ్‌ఎం సిహెచ్‌వి శ్రీనివాసమూర్తి, గ్రంథాలయ భవన సాధన సమితి జాయింట్ సెక్రెటరీ షేక్ మహమ్మద్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం ఎన్‌సిహెచ్ గురవయ్య, పెండ్యాల గంగాధర్, మంచు అర్జున్, ఎల్ సుజాత, సిఆర్‌పిలు పరీక్ష నిర్వహణలో సహకరించారు. గ్రంథాలయ కమిటీ నారాయణ గుప్తా, రవిశం కర్, ధనుంజయ, శేషారెడ్డి, రఫీ, మధు అభినందిం చారు. విద్యార్థులను పరీక్షకు పంపిన పాఠశాల యాజ మాన్యానికి ఎంఇఒ ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 11న అద్దంకిలో బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు.

విజేతలైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

వాసవి గవర్నర్‌గా నాగభూషణరావు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వాసవి క్లబ్ వి 217ఎ జిల్లా గవర్నర్‌గా నంబూరు నాగభూషణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 5న తెనాలి శబరి ఆశ్రమంలో 2026నకు జిల్లా గవర్నర్ ఎన్నిక ప్రక్రియ పువ్వాడ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికకు వెల్లటూరు క్లబ్‌కు చెందిన నుంబూరి నాగభూషణరావు, గుంటూరు క్లబ్‌కు చెందిన మున్నలూరి గౌరీశంకర్ నామినేషన్ దాకలు చేశారు. నామినేషన్‌ను పరిశీలించిన ఎన్నికల అధికారులు నాగభూషణరావును ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. ఆయన ఎన్నిక పట్ల అన్ని వాసవి క్లబ్‌ల సభ్యులు అభినందనలు తెలిపారు.

నాగభూషణరావు



మాట్లాడుతున్న వల్లభనేని బుచ్చయ్య చౌదరి

టగ్ ఆఫ్ వార్‌లో బంగారు పథకం

ప్రజాశక్తి - నగరం

సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 5 వరకు కాకినాడలో నిర్వహించిన స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల 3వ సంవత్సరం బిసిఎ విద్యార్థి జి కార్తీక్ టగ్ ఆఫ్ వార్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి తెలిపారు. తమ కళాశాల విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీ యమని అన్నారు. ఇలాంటి క్యాంపుల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులను ఒకచోట చేర్చడం ద్వారా క్యాడెట్లలో జాతీయ సమైక్యత, సాంస్కృతిక మార్పిడి, నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయని అన్నారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, ఎన్సిసి ఆఫీసర్ వి సాంబమూర్తి, కళాశాల సూపరిడెంట్ టి అమరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న వెంకటరెడ్డి

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-దర్శి

శాసనసభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు పోస్ట్ ఆఫీస్ బజార్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న వెల్లంపల్లి నారాయణకు సోమవారం వైసిపి మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, పట్టణ అధ్యక్షులు ముత్తినీడి సాంబ, రవి పాల్గొన్నారు.

వాటర్ కూలర్ ప్రారంభం

ప్రజాశక్తి-దర్శి

స్థానిక అద్దంకి రోడ్డులో ప్రతినిత్యం రద్దీగావుండే ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా పొదిలికి చెందిన హబీబుల్లా ఫౌండేషన్ ఎం కరీముల్లాబేగ్, మీరా బేగ్ 500 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకును ఏర్పాటు చేసి ప్రయాణికుల దాహార్తి తీర్చే కృతనిశ్చయంతో సోమవారం ప్రారంభించారు. పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకర్, ప్రకాశం జిల్లా ఐఆర్సీయస్ ఎగ్జకూటివ్ మెంబరు, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాసరెడ్డి పాల్గొని రిబ్బన్ కట్చేసి ప్రారంభించారు. హబీబుల్లా ఫౌండేషన్ యాజమాన్యం చేస్తున్న సేవలను కొనియాడారు. మస్తాన్ పాల్గొన్నారు.

సంక్రాంతి వరకు నిత్యాన్నదానం

ప్రజాశక్తి-దర్శి

పట్టణంలోని పడమటి బజారులోని శ్రీఅంకాలమ్మ దేవస్థానంలో అన్ని రకాల మాలలు ధరించిన స్వాములకు నిత్యం అన్నదానం ఏర్పాటు చేసినట్లు అంకాలమ్మ, పోలేరమ్మ దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు కర్ణ రమణారెడ్డి సోమవారం తెలిపారు. నిత్య అన్నదానం భక్తుల సహకారంతో సంక్రాంతి వరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం నిర్మాణ దశలో ఉందని, దీని ఫలితంగా అంకాలమ్మ దేవస్థానంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

భాషా పండితులకు పదోన్నతులు

ప్రజాశక్తి - పర్చూరు

డీఈఓ పూల్‌లో ఉన్న భాషా పండితులకు పదోన్నతులపై హిందీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హనుమంతరావు హర్షం వ్యక్తం చేశారు. 2019లో ప్రభుత్వం నిర్వహించిన భాషా పండితుల ఉన్నతీకరణ పదోన్నతుల్లో ఎస్జీటీలకు స్థానం కల్పించడంతో డిఇఓ పూల్‌లోకి వెళ్లిపోయిన భాషా పండితులు పని చేసేందుకు స్థిరమైన చోటు లేక పదోన్నతులు రాక నిరాశలో ఉన్న పండితులకు పదోన్నతులు లభించినందుకు హర్షం ప్రకటించారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - అద్దంకి

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా 2025 సెప్టెంబర్ నుండి 2026 ఆగస్టు వరకు ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులకు, 2026 సెప్టెంబర్ 5న రాష్ట్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్న ఉపాధ్యాయులకు ఎంఇఒ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఎంఇఒ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. ఉపాధ్యాయులు చేసిన సేవలను, ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని ఎంఇఒ కెవి శ్రీనివాసరావు వివరించారు. సన్మానం పొందుతున్న ఉపాధ్యాయులను చీరాల డిప్యూటీ డిఇఒ డి గంగాధరరావు అభినందించారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఇఒ బి సుధాకరరావు, ఇంకొల్లు ఎంఇఒ శ్రీనివాసరావు, యుటిఎఫ్ అధ్యక్షులు రామారావు, ఎపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పూర్ణ చంద్రరావు, హెచ్ఎం శ్రీనివాసులు, గురవయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

హైవే రోడ్డుపై గుంతకు మరమ్మతులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి- సిఎస్‌పురం రూరల్

సరి చేయిస్తున్న కాంట్రాక్టర్

మండలంలోని కోవిలంపాడులో 167బి జాతీయ రహదారిపై తారు రోడ్డు పక్కనే ఏర్పడిన గుంతకు కాంట్రాక్టర్ సోమవారం మరమ్మతులు చేపట్టారు. 'హైవే రోడ్డు నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం' అంటూ సోమవారం ప్రజాశక్తి ప్రచురించిన కథనానికి నేషనల్ హైవే రోడ్డు ఎఇ ఆర్ సుమన్ స్పందించారు. రోడ్డుపై ఏర్పడిన గుంతకు మరమ్మతులు చేపట్టి సరి చేశారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చిల్ల చెట్లను, ఫుట్ పాత్‌లు ఆక్రమించుకున్న చిల్ల చెట్లను తొలగిస్తున్నట్లు ఎఇ సుమన్ తెలిపారు.

డివిజన్ స్థాయి ఆటల పోటీలు

ప్రజాశక్తి - వేటపాలెం

ఈనెల 8, 9 10తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చీరాల డివిజన్ స్థాయి ఆటల పోటీలు పందిళ్ళపల్లి, ఇంకొల్లు, మార్టూరు మండలంలోని కొలలపూడి జెడ్‌పి ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు డివిజన్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ కర్ల నాగేశ్వరావు తెలిపారు. 8న వాలీబాల్, 9న గురువారం అండర్ -14, 17 వాలీబాల్ పోటీలు, పందిళ్ళపల్లి పైన పేర్కొన్న హైస్కూల్లో ఆయా తేదీలలో ఆటలకు సంబంధించి జిల్లాస్థాయి సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు సెక్రటరీ కె నాగేశ్వరరావు తెలిపారు.

సిఎస్‌పురం రూరల్ : మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు ఈనెల 8, 9 తేదీల్లో డిజీపేటలో నిర్వహిస్తున్నట్లు డిజిపేట జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం పిఎం రసూల్ సోమవారం తెలిపారు. మండలంలోని గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు పోటీల్లో పాల్గొన వచ్చని చెప్పారు. అండర్ 14, 17 బాల, బాలిక విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల విద్యార్థులు అందరూ రిజిస్ట్రేషన్ చేసుకొని హాజరుకావాలని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు 83098 05143 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ రాంబాబు హెచ్చరించారు. పట్టణం ప్రధాన రహదారిలో ఆయనతోపాటు ఎస్ఐ విజయ్ కుమార్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలు అతిక్రమించిన వాహన యజమానులకు జరిమానా విధించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహన దారులకు ప్రత్యేకంగా ట్రాఫిక్ నిబంధనలపై వివరించారు. వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

యానాదులకు పక్కా గృహాలు నిర్మించాలి

ప్రజాశక్తి - బాపట్ల

మాట్లాడుతున్న దేవరకొండ రాము

కాల్వకట్టలపై పోరంబోకు స్థలాల్లో పూరి గుడిసెల్లో నివసిస్తున్న గిరిజన యానాదులకు పక్కా గృహాలు నిర్మించి ఉపాధి కల్పించాలని కోరుతూ జాతీయ గిరిజన ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు దేవరకొండ రాము ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనాదిగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన యానాదులు నియోజకవర్గంలో పిట్లలవాని పాలెం, చందోలు, అల్లూరు, అలకాపురం, వెదుళ్ళపల్లి, కొండుబొట్లపాలెం, కర్లపాలెం వంటి ప్రాంతాలతో పాటు నియోజకవర్గంలో పలుచోట్ల యానాదులు పాచి పనులు, చేపల వేట, ఎలుకలు పట్టడం వంటి పనులతో పూటగడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి సరైన నివాస గృహాలు లేవని, నివేశన స్థలాలు, రక్షిత మంచినీరు, కొందరికి ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలు లేవని, ఉపాధి హామీ జాబ్ కార్డులు లేవని తెలిపారు. వీళ్ళల్లో గర్భిణి స్త్రీలు, పసి పిల్లలు, వృద్ధులు తీవ్ర పౌష్టికాహారం లోపంతో ఉన్నారని తెలిపారు. వీరికి అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఆశా కార్యకర్త అనుబంధంగా నియమించాలని అన్నారు. చదువుకున్న వారికి సైతం సరైన ఉపాధి లేకపోవడంతో తాతల కాలం నుండి యానాదులు కొనసాగిస్తున్న పనితోనే సరిపెట్టుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి అనాదిగా ఏ ప్రభుత్వ పథకాలకు నోచుకోని యానాదులకు పక్కా గృహాలు నిర్మించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యానాది సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సచివాలయంలో సిబ్బంది కొరత

ప్రజాశక్తి - సిఎస్‌పురం రూరల్

మండలంలోని డిజిపేట సచివాలయంలో సిబ్బంది కొరతతో నిరుపయోగంగా మారింది. పంచాయతీ కార్యదర్శి, విఆర్ఒ, వెల్ఫేర్, డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వేయర్, మహిళా పోలీసు, ఎఎన్ఎం, వెటర్నరీ, అగ్రికల్చరల్ అసిస్టెంట్లు ఉండాల్సి ఉంది. సోమవారం ప్రజాశక్తి ఈ సచివాలయాన్ని పరిశీలించగా డిజిటల్ అసిస్టెంట్, మహిళా పోలీసు సెలవులో ఉండగా విఆర్ఒ, వెటర్నరీ, అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు విధులకు హాజరై ఫీల్డుకు వెళ్లారు. పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వేయర్, ఎఎన్ఎం తదితర పోస్టులు ఖాళీగా ఉండగా ఇన్చార్జీలను నియమించారు. అయితే సోమవారం ప్రజాశక్తి పరిశీలించిన సమయంలో ఏ ఒక్క సిబ్బంది సచివాలయంలో లేరు. వి బైలుకు చెందిన అచ్చమ్మ ఆధార్ కార్డు కోసం, బత్తుల ఉమామహేశ్వర్ రేషన్ కార్డులో తన పేరు యాడింగ్ కోసం వచ్చి సచివాలయంలో ఎవరూ లేకపోవడంతో నిరాశగా వెను తిరిగారు. దాదాపు 15 రోజులుగా సచివాలయంలో ఇదే పరిస్థితి నెలకొందని, దీంతో పలువురు ఆటో వాలాలు వాహన మిత్ర పథకానికి దరఖాస్తు చేసుకోలేక పోయినట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి సచివాలయంలో సిబ్బంది కొరతను తీర్చి, ఇబ్బందులు తీర్చాలని సచివాలయం పరిధిలోని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

గ్రామస్థాయిలో వైసీపీని బలోపేతం చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

క్షేత్ర స్థాయిలో వైసిపి బలోపేతానికి కృషి చేయాలని వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వైసిపి అధ్యక్షులు మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపిని గ్రామాల్లో మరింత బలోపేతం చేసేందుకు నూతనంగా ఏర్పడిన కమిటీలు కృషి చేయాలని అన్నారు. సమావేశంలో బాపట్ల పార్లమెంటు పరిశీలకులు, ఎంఎల్‌సి తుమ్మాటి మాధవరావు, అద్దంకి, చీరాల, పర్చూరు, రేపల్లె, వేమూరు వైసీపీ ఇన్‌ఛార్జిలు చింతలపూడి అశోక్ కుమార్, కరణం వెంకటేష్, గాదె మధుసూదనరెడ్డి, ఈపూరు గణేష్, వరికూటి అశోక్ బాబు, రాష్ట్ర కార్యదర్శులు చేజర్ల నారాయణరెడ్డి, మోదుగుల బసవ పున్నారెడ్డి, కెవి ప్రసాద్, మదన మోహన్ గౌడ్, వజ్ర భాస్కరరెడ్డి, కారుమూరు వెంకటరెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, కాగిత సుధీర్ బాబు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న మున్సిపల్ చైర్మన్ గఫార్

కనిగిరి మున్సిపాలిటీకి అవార్డు

ప్రజాశక్తి - కనిగిరి

'స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్-2025'లో కనిగిరి మున్సిపాలిటీ ఉత్తమ పరిశుభ్రతా కార్యక్రమాల అమలులో విశిష్ట ప్రతిభ చూపి జిల్లా స్థాయి అవార్డు అందుకుంది. చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌కు కలెక్టర్ రాజా బాబు, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, ఉడా చైర్మన్ రియాజ్, మేయర్ గంగాడ సుజాత స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించడం వల్లే విజయం సాధించగలిగామని అన్నారు. కమిషనర్ పిల్లి కృష్ణ మోహనరెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యా రావు, తమ్మినేని సుజాత, దేవకి సత్యవతి, మున్సిపల్ కో ఆప్షన్ గూడూరు అబ్రహం లింకన్, షేక్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు పాల్గొన్నారు.

అద్దంకి : జిల్లాలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్సులో కలెక్టర్ వి వినోద్ కుమార్ నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీకి వచ్చిన అవార్డును ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కె సూర్య ప్రకాష్ రెడ్డి అందుకున్నారు.

ఎఎంసి పరిధిలో చెక్ పోస్టులు

ప్రజాశక్తి - బాపట్ల

వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి దిశగా తీర్చిదిద్ది రైతులకు మరిన్ని సేవలు అదించేందుకు కృషి జరుగుతోందని ఎఎంసి చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి అన్నారు. వెదుళ్ళపల్లి సెంటర్లో, మార్కెట్ యార్డ్ ఎదురు జాతీయ రహదారి మార్గంలో ఎఎంసి నూతన చెక్ పోస్టులను శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రారంభించారు. కొత్తగా చెక్ పోస్టు ఏర్పాటు ద్వారా ప్రభుత్వానికి రావలసిన రాబడిని మరింత పెంచే దిశగా చెక్ పోస్టుల నిర్వహణ పారదర్శకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ వై భూపతిరావు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి - కనిగిరి

ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం క్రింద పంట కోత ప్రయోగాలపై విఎఎలకు శిక్షణా తరగతులు స్థానిక ఎడిఎ షేక్ జైనులాబ్దిన్ అధ్యక్షతన సోమవారం శిక్షణ నిర్వహించారు. పంటకోత ప్రయోగాల్లో రాష్ట్ర స్థాయిలో ధాన్యం ఉత్పత్తి, వినియోగ అంచనాలు నిర్ణయించబడతా యని తెలిపారు. యాప్‌లో నమోదు చేసే విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పెదచెర్లోపల్లి, హనుమంతునిపాడు, వెలిగండ్ల, పామూరు మండలాల ఎఒలు రంగకృష్ణ, రవి, శిల్పా, అబ్రహం లింకన్, గణాంక అధికారులు సుధాకర్, రమణారెడ్డి, వెంకట రామిరెడ్డి పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు సిజెఐపై దాడి దారుణం

ప్రజాశక్తి-శింగరాయకొండ

సుప్రీంకోర్టు సిజెఐ గవాయ్‌పై దాడి.. ప్రజాస్వామ్యంపై మతోన్మాద దాడి అని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ అన్నారు. సోమవారం రాత్రి శింగరాయకొండలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ప్రతీకగా నిలిచిన భారత సుప్రీంకోర్టులో సంభవించిన ఒక అవమానకర ఘటన దేశవ్యాప్తంగా ఆందోళనకు దారితీసిందని అన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ గవాయ్‌పై సనాతన హిందూ ధర్మం పేరిట ఒక అడ్వకేట్ చెప్పు విసరడం, కేవలం వ్యక్తిగత అవమానం కాకుండా భారత రాజ్యాంగం, న్యాయవ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలపై నేరుగా దాడిగా పరిగణించబడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో శింగరాయకొండ మండల అధ్యక్షులు రావినూతల వెంకటేష్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి పొనుగోటి లాజర్ మాదిగ, మండల కో-కన్వీనర్ సూరపోగు మోజెస్ మాదిగ, పొనుగోటి ఉదయ్ కుమార్ మాదిగ, తిమోతి, సంతోష్, అజయ్, వెంకటేష్, కొండలు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని వీరన్నపాలెంకు చెందిన జెట్టి వైష్ణవి పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఆశ్రయ వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. వైష్ణవి పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు జెట్టి పూర్ణచంద్ర రావు, పద్మావతి కేకును కట్ చేసి ఆశ్రమంలోని వారందరికీ పంపిణీ చేశారు. అమెరికాలో ఉన్న వైష్ణవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆశ్రమంలోని వృద్ధులందరికీ భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మి ఆశ్రమ సిబ్బంది అభినందనలు తెలిపారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని దుద్దుకూరు అంగన్‌వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సమావేశంలో సూపర్‌వైజర్ లీలావతి జీవిస్ట్ తగ్గింపు ప్రయోజనాలు తెలిపారు.

యద్దనపూడి : మండలంలోని పూనూరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మహ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జిఎస్‌టిపై రోజువారిగా ఉపయోగించే వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలపై తగ్గిన పన్నును ఎంపీపీఎస్ హెచ్ఎం బి కోటేశ్వరరావు వివరించారు. పర్చూరు ప్రాజెక్ట్ సిడిపిఒ జి సుభద్ర, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సిహెచ్ సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు జి నవమ్మ, బి వసంతలక్ష్మి, జి కోటేశ్వరమ్మ, మహిళా సంరక్షణ అధికారి ఎంఎస్‌కె తానియా పాల్గొన్నారు.

అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - పామూరు

జిఎస్టి పేరుతో నిత్యావసర వస్తువులు అధిక ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ ఎల్ బ్రహ్మయ్య హెచ్చరించారు. ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులతో సోమవారం ర్యాలీ నిర్వహించారు. సుందరయ్య భవనం సెంటర్లో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యాపారస్తులు పాటించాలని సూచించారు. ప్రతి షాపులో ధరల పట్టిక ఏర్పాటు చేయాలని చెప్పారు. లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవగాహనా ర్యాలీ, షాపు యజమానులకు కరపత్రాలు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి అరవిందరెడ్డి, గౌస్ బాషా, షేక్ రహంతుల్లా, బండ్ల నారాయణ, కె రమణయ్య పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల

ఈ ఏడాది డిసెంబర్ 7న జరుగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు దరఖాస్తుకు ఆన్లైన్ అప్లికేషన్‌ను ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్సైట్ www.bse.ap.gov.in లో అందుబాటులో ఉంచినట్లు డిఇఒ పురుషోత్తం తెలిపారు. ఈనెల 15వరకు తేదీ పొడిగించినట్లు తెలిపారు. పరీక్ష రుసుం చెల్లించేందుకు ఈనెల 16 చివరి గడువని తెలిపారు. ఆధార్ కార్డ్ ఆధారంగా విద్యార్థి పేరు నమోదు చేయాలని తెలిపారు. పరీక్ష రుసుం ఓసీ, బిసి విద్యార్థులకు రూ.100, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు రూ.50 లని తెలిపారు.

వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ నాయకులు

గ్రానైట్ పరిశ్రమ మనుగడకు సహకరించండి

మైనింగ్ డిడికి అసోసియేషన్ ప్రతినిధుల వినతి

ప్రజాశక్తి-చీమకుర్తి

మైనింగ్ సీనరేజీ వసూలు ప్రైవేట్ సంస్థకు అప్పగించడం వలన తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ గెలాక్సీ గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు మైనింగ్ డిడి రాజశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. సోమవారం ఒంగోలులోని మైనింగ్ కార్యాలయంలో ఆయనకు వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీనరేజీ వసూలు ప్రైవేట్ సంస్థకు అప్పగించడం వలన తాము ఇంకా సంక్షోభంలో కూరుకుపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. బ్లేడుకు రూ.27 వేలు చెల్లిస్తున్నామని, ప్రస్తుతం దానిని రూ.35 వేలకు పెంచడం వలన తీవ్ర భారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గెలాక్సీ గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, లగడపాటి శ్రీనివాసరావు, మస్తాన్ రెడ్డి, మలినేని వెంకటేశ్వర్లు, మార్వెల్ బుజ్జి, సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు వెయిట్ లిఫ్టింగ్ ఎంపికలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.కిరణ్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి 69వ స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్లు నేడు ఒంగోలు భారత జాతీయ వ్యాయామ కళాశాల (శర్మ కాలేజ్ దగ్గర) వద్ద నిర్వహిస్తున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీలు చెక్క వెంకటేశ్వర్లు, ఎ.శిరీష కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెలెక్షన్లలో పాల్గొనే క్రీడాకారులు కోచ్ రాజేశ్వరి, జి.భక్తధ్రువుడులను 70757 86666, 98490 76920, 96188 76465 నంబర్ల ద్వారా సంప్రదించవచ్చన్నారు. 17 ఏళ్ల లోపు వయస్సు గల క్రీడాకారులు తమ 10వ తరగతి మార్క్స్ మెమో, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్లను ప్రిన్సిపాల్ ధ్రువీకరించిన కాపీలతో తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

ఫ్యాప్టో ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉపాధ్యాయులు, ఉద్యోగుల 18 డిమాండ్ల పరిష్కారం కోసం అక్టోబర్ 7న విజయవాడలో జరగబోయే ఫ్యాప్టో రాష్ట్రస్థాయి ధర్నాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్) సోమవారం విజ్ఞప్తి చేసింది. ఎన్నికల ముందు విద్యారంగం, ఆర్థిక రంగానికి సంబంధించిన పలు హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం 15 నెలలు దాటినా సమస్యల పరిష్కారంలో విఫలమైందని ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు ఆరోపించారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం డిమాండ్ చేసింది. సోమవారం ప్రకాశం జిల్లా పెన్షనర్ల సంఘం సమావేశం నిర్వహించారు. 12వ వేతన సంఘం (పిఆర్‌సి) అమలుకు ముందు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 4 డిఎలను విడుదల చేయాలని కోరారు. ఇహెచ్‌ఎస్ ఆరోగ్య కార్డుల జారీని వేగవంతం చేయాలని, పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్షుడు కె.సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

8న ఎంపి మాగుంట పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 8న పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. సాయంత్రం 3 గంటలకు ఒంగోలు ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 4 గంటలకు స్థానిక గుంటూరు రోడ్డులోని ఏ1 కన్వెన్షన్ హాలులో ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా రాచగర్ల వెంకట్రావు, పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి పాల్గొననున్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

పిజిఆర్ఎస్‌కు వినతుల వెల్లువ

అర్జీలు స్వీకరిస్తున్న ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు

మాట్లాడుతున్న బాపట్ల కలెక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తులు రీఓపెన్ కాకుండా పరిష్కరించాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబు, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసుతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, జాన్సన్, విజయ జ్యోతి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతతో పనిచేయాలి

బాపట్ల జిల్లా : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతి పత్రాలను స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, ఇంచార్జ్ పిడి డిఆర్‌డిఎ లవన్న, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సేవానిరతులైన పదిమంది రిటైర్డ్ ఉపాధ్యాయులను మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఘనంగా సన్మానించింది. సోమవారం ఒంగోలు అంజయ్య రోడ్డు వద్ద బీసీ మేదర భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి సంస్థ చైర్మన్ మారెళ్ల సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారని, మానవతా సేవా సంస్థ వారిని గుర్తించి సత్కరించడం ప్రశంసనీయమన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు టి.అరుణ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఉండడం అత్యంత గొప్ప లక్షణం అని, పిల్లల్లో మానవతా విలువలు పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. డాక్టర్ మండవ కమల మాట్లాడుతూ, మరణించిన వారికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించడం వంటి సేవలు మానవతా సంస్థ ప్రత్యేకత అన్నారు. వడ్డెంపూడి సుజాతరావు, ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శరభలింగాచారి, భోజిరెడ్డి, కోసూరి శ్రీదేవి, పచ్చవ మాధవి, బంక ప్రసన్న కుమారి, చిలుకూరి ఆదిలక్ష్మి, బుజ్జి, ధన్నారావు, మస్తాన్రావు, చల్లా నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సమ్మెను విరమింపజేయాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జెసికి వినతిపత్రం అందజేస్తున్న నేతలు

జిల్లాలో కొనసాగుతున్న గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానుల సమ్మెపై ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆ మేరకు సోమవారం ది ప్రకాశం జిల్లా గ్రానైట్ కట్టింగ్ పాలిషింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాల కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనింగ్ రాయల్టీ వసూళ్లను ప్రభుత్వం ప్రైవేట్ సంస్థ ఎయంఆర్‌కు లీజుకు ఇచ్చిన కారణంగా పరిశ్రమలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు, ప్రకాశం జిల్లా గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు కాలం సుబ్బారావు, యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి.సుబ్బారావు, ట్రెజరర్ మల్లపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'మీకోసం'కు 66 అర్జీలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (మీకోసం)కు 66 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగ/ఆన్‌లైన్ మోసాలు, భూ వివాదాలు మరియు ఇతర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, పామూరు సిఐ భీమా నాయక్, కంభం సిఐ మల్లికార్జున ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్పై జనార్ధన్ రావు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా : ప్రజా సమస్యల పరిష్కారంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 64 మంది అర్జీ దారులు వారి సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు.

కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం భవనం కింది అంతస్తులో ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ సూపర్ జిఎస్‌టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల షెడ్యూలింగ్, డాక్యుమెంటేషన్ వెబ్‌సైట్‌లో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యకలాపాలలో వెనుకబడిన మండలాలు, మున్సిపాలిటీలను గుర్తించి సంబంధిత ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పన్నుల ఉప కమిషనర్ ఎన్. సత్యప్రకాశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

రాష్ట్రస్థాయి ఆర్చరీ చాంపియన్‌షిప్ క్రీడా పోటీలకు దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన భూమిలు నాగరాజు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 15వ తేదీన ఒంగోలు జిల్లా స్థాయి విలువ విద్య పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు. అక్టోబర్ 10, 11, 12 తేదీలలో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపికయ్యాడు. ఎంపికైన విద్యార్థిని తోటి విద్యార్థులు, క్రీడాకారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్యామ్ ప్రసన్నతాంజలి, వ్యాయామ ఉపాధ్యాయులు పి రామానాయక్, సిహెచ్ రామానాయక్, ఉపాధ్యాయులు నాగమూర్తి, విజయ మాణిక్యం, అనసూయదేవి, శివ అబ్దుల్ సలాం, పోలయ్య, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వీక్షణ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

బాపట్లలో జిల్లాలో ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టిన కీలక ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పెండింగ్ సమస్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సోమవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో రొంపేరు కుడి, ఎడమ కాలువల ఆధునికీకరణ, గుంటూరు కాలువ ఆధునికీకరణ, పట్టణాల్లో మలినజల శుద్ధి కేంద్రాల ఏర్పాటు, రిన్యూవబుల్ ఎనర్జీ మాన్యుఫాక్చరింగ్ జోన్, అలాగే జాతీయ రహదారుల పనులకు సంబంధించిన భూసేకరణ అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తవాలంటే భూసేకరణ ప్రక్రియను నిర్దిష్ట గడువు కాలంలో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లాలోని బాపట్ల, చీరాల, రేపల్లె రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే అధికారులు, భూసేకరణ సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

జలసంరక్షణ ప్రణాళికపై శిక్షణ

జల సంరక్షణ ప్రణాళికపై స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో నాలుగు జిల్లాల ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధి పనులు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని కలెక్టర్ చెప్పారు. జల వనరుల సంరక్షణ, అభివృద్ధిలోనూ ప్రజల సహకారం ఉండాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఇంజినీర్లకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. జల వనరుల సుస్థిరాభివృద్ధి, తాగునీరు నిరంతర సరఫరా లక్ష్యంతో అధికారులు పనిచేయాలని ఆర్డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందిస్తే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. తద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పర్యవేక్షణ ఇంజినీర్ రాఘవులు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, డిపిఓ ప్రభాకర్ రావు, విస్తరణ శిక్షణ కేంద్రం ప్రధానాచార్యులు డి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.